RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 57 గురువారం, మార్చి 28, 2024 పేజీలు : 4

### ఉప్పల్ లో ఐపిఎల్ మ్యాచ్ కోసం మెట్రో రైళ్ల సమయం పెంపు

హైదరాబాద్: నేడు నగరంలోని ఉప్పల్ స్టేడియంలో ముంబయి, హైదరాబాద్ జట్ల మధ్య ఐపిఎల్ మ్యాచ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ రూట్ లో మెట్రో రైళ్ల వేళలు పొడగించారు. నిర్ణీత సమయానికి మించి మెట్రో రైళ్లు నడుస్తాయని మెట్రో సంస్థ ఎండీ ఎన్ వి ఎస్ రెడ్డి తెలిపారు. చిట్ట చివరి రైళ్లు రాత్రి 12.15 గంటలకు బయలు దేరి, 1.10 వరకు గమ్య స్థానాలకు చేరుకుంటాయని ఆయన తెలిపారు.

## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి.. ఫైనల్ జాబితాపై అధిష్టానంతో మంతనాలు


**హైదరాబాద్ మార్చి, 27 :** కాంగ్రెస్ హైకమాండ్ సమావేశంలో పాల్గొని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మరో ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. ఆయన వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఉన్నారు. లోక్ సభ ఎన్నికలపై తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఇప్పటికే పార్టీ నేతలు, క్యాడర్ తో సంప్రదింపులు పూర్తి చేసింది. అందుకు అనుగుణంగా వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల జాబితాను



రూపొందించారు. పార్టీ అధిష్టానాన్ని సంప్రదించిన తర్వాత భువనగిరి, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, ఖమ్మం, కరీంనగర్ నియోజకవర్గాలకు ఎనిమిది మంది అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నారు. అయితే ఖమ్మం, భువనగిరి లోక్ సభ స్థానాలపై అటు పార్టీ నాయకుల్లో, ఇటు జనాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. డిప్యూటీ సీఎం భట్టి ఖమ్మం టికెట్ ను తన సతీమణి నందినికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఇవ్వాలని కోరుతున్నారు.

## ఢిల్లీ తిహార్ జైలులో ఎమ్మెల్సీ కవిత.. అమెకు కల్పించే సౌకర్యాలివే..

**న్యూఢిల్లీ మార్చి, 27 :** ఢిల్లీ లిక్కర్, మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయ్యారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఆమెకు రిమాండ్ గడువు పొడిగిస్తూ ఢిల్లీ అవెన్యూ కోర్టు అదేశించింది. దీంతో ఢిల్లీలోని తిహార్ జైలుకు తరలించారు. మొదటి రోజు తీహార్ జైలులో కవిత జైలు భోజనం చేశారని అధికారిక వర్గాలు బుధవారం వెల్లడించాయి. తీహార్ జైలు నుండి వచ్చిన సమాచారం ప్రకారం, కవిత మొదటి రోజు రాత్రి ఒక ప్రత్యేక మహిళా జైలులోని 6 నంబర్ సెల్ లో ఉన్నట్లు తెలుస్తోంది. కవితతో పాటు మరో ఇద్దరు మహిళా ఖైదీలు కూడా ఉన్నట్లు సమాచారం. కవిత తొలి రోజు జైలులో పప్పు అన్నం తిన్నారని తెలిపారు జైలు అధికారులు. ఇదే భోజనాన్ని మంగళవారం రాత్రి ఇతర ఖైదీలకు కూడా వడ్డించినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం స్నాక్స్‌తో టీ తాగినట్లు జైలు వర్గాలు తెలిపాయి. అంటే జైలులో శిక్ష అనుభవిస్తున్న తోటి ఖైదీలు ఏమి తింటున్నారో అదే ఆహారాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. అత్యంత ప్రభావవంతమైన కేసు కనుక కవితను విడుదల చేస్తే, సాక్షులను ప్రభావితం చేసి సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని ఈడీ తన వాదలల్లో కోర్టుకు తెలిపింది. అందుకే బెయిల్ ఇవ్వొద్దని ఈడీ అధికారుల తరఫు న్యాయవాది విజ్ఞప్తిపై ఢిల్లీ కోర్టు ఆమెను ఏప్రిల్ 9 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. దీంతో మంగళవారం సాయంత్రం కవితను తీహార్ జైలుకు తరలించారు. ముందుగా ఆమెకు వైద్య పరీక్షలు చేసి ఆమెను నేరుగా సెల్‌కి తీసుకెళ్లారు. మెడికల్ చెకప్



సమయంలో కవిత కొద్దిగా బీపీతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే అది సాధారణ స్థితికి చేరుకున్నట్లు తెలిపారు జైలు అధికారులు.

## ఫోన్ ట్యాపింగ్‌లో... ఎర్రబెల్లి హస్తం

**హైదరాబాద్ మార్చి, 27:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు హస్తం ఉందని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. తన భర్త మురళి ఫోన్ ను కూడా గతంలో ట్యాప్ చేశారని, ఎర్రబెల్లి ప్రోద్బలంతోనే ఇది జరిగిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు ఎవరైనా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. వరంగల్ లో బుధవారం నాడు మంత్రి మాట్లాడుతూ.. పదేళ్లుగా రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిందన్నారు. ప్రాజెక్టులు కట్టినా, నిర్మాణ లోపాల కారణంగా నీళ్లు నిల్వ చేసే పరిస్థితి లేకపోవడమే ప్రస్తుత నీటి ఎద్దడికి కారణమని సురేఖ చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తామని, రైతుల కష్టాలు తీరుస్తామని చెప్పారు. మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవిత కోట్లాది రూపాయలు



దండుకున్నారని ఆమె చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం ఊచలు లెక్కబెట్టడం ఖాయమని అన్నారు.

## ఎన్నికలకు దూరంగా కల్వకుంట్ల ఫ్యామిలీ

**హైదరాబాద్ మార్చి, 27 :** మారిన రాజకీయ పరిణామాలతో దేశవ్యాప్తంగా విస్తరించాలని ప్రస్తుత ఉద్యమ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి.. బీఆర్ఎస్‌గా మారింది. రాజకీయాలే పరమావధిగా అవిర్భవించిన పార్టీ చరిత్రలో తొలిసారిగా పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబం లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉంటోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అతని కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు 2004 నుండి ప్రతి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ రామారావు, కేసీఆర్ మేనల్లుడు టి.హరీష్ రావుల్లో ఎవరో ఒకరు ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఆ ముగ్గురు ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా ఎన్నికల బరిలోకి దిగలేదు. గతంలో ఎంపీగా గెలిచిన కవిత లిక్కర్ స్కామ్ కేసుతో ఈసారి ఎన్నికలకు దూరంగా ఉన్నారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో ఓడిపోయిన కేసీఆర్ కుమార్తె కె.కవిత ఈసారి పోటీ చేయడం లేదు. తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఉన్న ఆమెను ఇటీవల ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపించింది. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 17 స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. 2001లో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు.



తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన కేసీఆర్ 2004లో కరీంనగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికై కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రి అయ్యారు. 2006, 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన అదే స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2009లో కేసీఆర్ మహబూబ్‌నగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ కాలంలోనే తెలంగాణ రాష్ట్ర లక్ష్యాన్ని సాధించడంలో విజయం సాధించారు. 2014లో తెలంగాణలో టీఆర్ఎస్ తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. మరోసారి అసెంబ్లీకి ఎన్నికైన ఆయన కుమారుడు, మేనల్లుడు ఆయన కేబినెట్‌లో మంత్రులు అయ్యారు. ఏకకాలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కూతురు కవిత నిజామాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు.

## తెలంగాణ కొత్త హైకోర్టు భవన నిర్మాణానికి... శంకుస్థాపన



**హైదరాబాద్ మార్చి, 27:** రాజేంద్రనగర్ లో నూతన హైకోర్టు భవన నిర్మాణానికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సిజెఐతో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. నూతన హైకోర్టు భవనానికి శంకు స్థాపన చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సిజెఐ అన్నారు.

## మాజీ మంత్రి హరీశ్ రావు పిఏ అరెస్ట్

**హైదరాబాద్ మార్చి, 27 :** తెలంగాణ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పిఏ నరేశ్ సహా మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గోల్‌మాల్ కేసులో ఈ నలుగురిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నరేశ్.. హరీష్ రావు వద్ద డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. మెదక్ జిల్లాకు చెందిన దూమ రవి నాయక్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో అరెస్టయిన వారిలో జోగుల నరేశ్ కుమార్ సహా కొర్లపాటి వంశీ, వెంకటేష్ గౌడ్, ఓంకార్ ఉన్నారు. గతంలో పొలం పనులు చేస్తుండగా రవి నాయక్ భార్య పాముకాటుకు గురైంది. సంగారెడ్డిలోని ఓ హాస్పిటల్లో ఆమెకు రవి నాయక్ ప్రాథమిక చికిత్స చేయించాడు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించాడు. అయితే, ఆమె చికిత్స పొందుతూ నవంబర్ 6వ తేదీన చనిపోయింది. అప్పటికే భార్య ఆస్పత్రి ఖర్చుల కోసం సుమారు రూ. 5 లక్షల వరకు రవి నాయక్ ఖర్చు చేశాడు. భార్య మరణానంతరం సిఎం రిలీఫ్ ఫండ్



కోసం బాధితుడు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే, అప్లై చేసి నెలలు గడుస్తున్నా.. సిఎం రిలీఫ్ ఫండ్‌పై స్పష్టత రాలేదు. దీంతో రవి నాయక్ సిఎంఓలో సంప్రదించాడు. అప్పుడు అసలు గుట్టు రట్టయ్యింది. రవి నాయక్ భార్య పేరిట సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిందని సిఎంఓ వర్గాలు తెలిపాయి. జోగు నరేశ్ కుమార్ అనే వ్యక్తి చెక్కులు అందుకున్నట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి.

## సీఎం రేవంత్ రెడ్డిపై... తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోం

**నిజామాబాద్ మార్చి, 27 :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోమని టీపీసీసి ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, మాజీ అధికార ప్రతినిధి విద్యా సాగర్ హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావుపై బుధవారం నిజామాబాద్ నగరంలోని 1వ టౌన్ లో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి విద్యా సాగర్ ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా తాహెర్ బిన్ హందన్ మాట్లాడుతూ... మంగళవారం బి.ఆర్.ఎస్. భవన్, హైదరాబాద్ లో జరిగిన సికింద్రాబాద్ లోకసభ నియోజకవర్గ సమావేశంలో బి.ఆర్.ఎస్.వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు మాట్లాడుతూ మున్సిపల్ శాఖను తన వద్దనే ఉంచుకున్న సి.ఎం.రేవంత్ రెడ్డి మూడు నెలలుగా డబ్బులు ఇస్తేనే బిల్డింగ్ లకు అనుమతులు



మంజూరు చేస్తున్నారు. అలా వసులు చేసిన రూ.2,500 కోట్లను ఢిల్లీకి పంపించారని... ఓవైపు ఇసుక దందా, రైస్ మిల్లర్లను మరో వైపు బిల్డర్లు రియల్టర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని... కత్తెర పెట్టుకొని జేబు దొంగలా తిరుగుతున్నారు" అంటూ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు... నిరాశే..!



**న్యూఢిల్లీ మార్చి, 27 :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు హైకోర్టులో నిరాశే ఎదురైంది. తాత్కాలిక బెయిల్ ఇచ్చేం దుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసేందుకు ఈడీకి ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువును ఇచ్చిన కోర్టు.. విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది. మద్యం పాలసీ కేసులో ఈడీ ఢిల్లీ సీఎంను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టును వ్యతిరేకిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, ఈడీ తరఫున ఏఎస్‌జీ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తాత్కాలిక బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈడీకి నోటీసులు జారీ చేసిన కోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

మరోసారి కేసు విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ అరెస్టు చేసిన విధానం తప్పని.. సీఎంను విడుదల చేయాలని సింఘ్వీ వాదనలు కోర్టును కోరారు.

## సంపాదకీయం

# పరిష్కారం సాధ్యం కాని వేల ఏళ్ల పగ...!

ఒక స్త్రీకి వివాహమైంది. భర్త యుద్ధంలోకి వెళ్లాడు. తిరిగి రాలేదు. చనిపోయాడని అధికారులు చెప్పారు. కొన్నేళ్లకు ఆమె ఇంకొకరిని పెళ్లి చేసుకుంది. ఈ భర్తతో కలిసి బతుకుతుండగా మొదటి భర్త తిరిగి వచ్చాడు. ఇప్పుడామె ఎవరితో ఉండాలి? ఇది ఒక సినిమా కథ అవునా? ఇటువంటిదే పాలస్తీనా సమస్య, లేక నేటి గాజా–ఇజ్రాయెల్ ఘర్షణ సమస్య. క్రీస్తు జీవితకాలం నాటికి నేటి పాలస్తీనా, జోర్డాన్‌లు కలిసిన ప్రాంతమంతా యూదుల నివాస భూమి. క్రీ.శ. మొదటి శతాబ్దం చివరలో ఆ ప్రాంతమంతటినీ రోమన్ ప్రభుత్వం ధ్వంసం చేసి యూదు జనాభాను అక్కడి నుంచి వెళ్లగొట్టింది. యూదులు ప్రపంచంలో అన్ని దేశాలకు చెదిరిపోయారు, రెండువేల సంవత్సరాలు ప్రవాసులుగానే బతికారు. కాని తమ మాతృభూమిపై మమకారాన్ని, ఏనాటికైనా మళ్లీ అక్కడకు చేరుకుని కలిసి బతకాలనే కోరికను మాత్రం నిలబెట్టుకొనే ఉన్నారు. ఈ మధ్యకాలంలో అరేబియాలో మహమ్మదీయ మతం పుట్టడం, ముస్లింలైన అరబ్బులు ఆ పాలస్తీనా ప్రాంతంలో నివాసం ఏర్పరచుకొని కొన్ని శతాబ్దాలు నివసించారు. యూరప్ దేశాలన్నిటిలోనూ యూదులు తీవ్ర వివక్షకు, సామూహిక వధలకు గురయ్యారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ నియంత హిట్లరు ఏకంగా అరవై లక్షల మంది యూదులను మట్టుబెట్టాడు. ఈ హోలోకాస్ట్‌తో ప్రపంచ వ్యాప్తంగా యూదుల పట్ల సానుభూతి పెల్లుబికింది. అప్పటికి మూడు దశాబ్దాల క్రితమే బాల్ఫరు ప్రకటనలో ఇంగ్లండు తన పెత్తనంలో ఉన్న పాలస్తీనాకు ప్రపంచం అంతటి నుంచి యూదులు వచ్చి స్థిరపడనిస్తానని ప్రకటించింది. అన్ని దేశాల నుంచి యూదులు పాలస్తీనాకు వచ్చి స్థిరపడడమూ ఆరంభమైంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఈ వలసలు ఉధృతమయ్యాయి. దీనితో స్థానిక ముస్లిం అరబ్బుల నుంచి వ్యతిరేకత ఎదురైంది, ముస్లింలు మూకదాడులు జరిపి యూదులపై సామూహిక వధలకు పాల్పడ్డారు. మొదట్లో బలైపోయినా తరువాత యూదులు ఎదురుదెబ్బ తీయగలిగారు. ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను రెండుగా విభజించి ఒకటి యూదుల రాజ్యంగా, మరొకటి ముస్లింల రాజ్యంగా ఏర్పరచాలని తీర్మానించింది. ఈ లోపల యూదులు ఇజ్రాయెల్‌ను తమ స్వతంత్ర దేశంగా ప్రకటించుకొన్నారు. తమపైకి దాడి చేసిన అరబ్బు దేశాలను ఓడించి పాలస్తీనా ముస్లింలను ఇజ్రాయెల్ నుంచి తరిమివేశారు. 1967లో అరబ్బు దేశాలు, ఈజిప్టు మళ్లీ దాడి చేయగా వాటిని ఓడించి గాజా, వెస్ట్‌బాంక్ ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. తరువాత కొంతకాలానికి వెస్ట్‌బ్యాంక్‌లోను, గాజాలోను అక్కడి ముస్లింలను స్వపరిపాలన చేసుకోనిచ్చారు. తరిమికొట్టబడ్డ పాలస్తీనా ముస్లింలు అరబ్బు దేశాలలో శరణార్థులుగా బతుకుతున్నారు. వారికి తమ భూభాగంలోకి, అంటే ఇప్పటి ఇజ్రాయెల్‌లోకి మళ్లీ వచ్చి నివసించాలని కోరిక. అది యూదులకు సమ్మతం కాదు. పాలస్తీనా ముస్లింల పట్ల అరబ్బు దేశాలకు సానుభూతి ఉంది. ఇజ్రాయెల్‌కు యూరప్ దేశాలు, అంతకుమించి అమెరికా అండదండలు ఉన్నాయి. అమెరికా దన్నుతోటే ఇజ్రాయెల్ తన చుట్టూ గల అరబ్బు దేశాలను లెక్కచేయకుండా మనగలుగుతోంది. పన్నెండు శతాబ్దాలకు పైగా అక్కడ నివసించారు కనుక ఆ భూభాగంపై పాలస్తీనా ముస్లింలకూ అధికారం ఉంది. అదే భూభాగంపై యూదులకూ అధికారం ఉంది రోమన్లు తమను వెళ్లగొట్టక ముందు అదే వాళ్ల నివాసభూమి కనుక, వాళ్లు అక్కడకు తిరిగి వచ్చి నివసించడానికి అంతర్జాతీయ సమాజం అనుమతించింది కనుక. అది తమకు దేవుని చేత వాగ్దత్తమైన భూమి అనేది వాళ్లలో జీర్ణించుకుపోయిన మత విశ్వాసం. ఇద్దరు అప్పచెల్లెళ్లకు ఒకే శరీరం అని మనలో ఒక మోటు సామెత ఉంది. సరిగ్గా ఆ పరిస్థితే ఇప్పుడు ఇజ్రాయెల్/పాలస్తీనా అనబడే భూభాగానిది. యూదుల మాతృభూమి సమస్య ఎప్పుడూ మానవజాతికి పెను సమస్యే. ఆ సమస్య ఈనాటిది కాదు. క్రీస్తు పూర్వం రెండువేల సంవత్సరాల నాటికి యూదులు ఈ పాలస్తీనా నివాసులే. (అప్పుడు ఈ ప్రాంతాన్ని కనాన్ అనేవారు.) కరువు కారణంగా వాళ్లు ఈ ఎడారి ప్రాంతం నుంచి ఈజిప్టుకు వలసవెళ్లి అక్కడ చాలా తరాలు ఉన్నారు. అక్కడ ఎదురైన వివక్ష, కష్టాల కారణంగా క్రీ.పూ. 14వ శతాబ్ది ప్రాంతంలో మోజెస్ నాయకత్వంలో మళ్లీ ఈజిప్టు నుంచి ఇక్కడకు వచ్చేశారు. ఆ సందర్భంలోనే మోజెస్ యూదు జనాభా అంతా తన మాట ప్రకారం నడుచుకునేలా చెయ్యడానికి వాళ్లకు జెహోవా అనే దేవుడిని పరిచయం చేసి... తనను ఆ దేవుడి ఆదేశాలను అందించేవాడిగా ప్రతిష్ఠించు కున్నాడు. అప్పటికి ఈ ప్రాంతంలో స్థిరపడి నివసిస్తున్న కనానైట్లను, అమోనైట్లను, హిత్తైట్లను, మోయబైట్లను, ఫిలిస్తిన్లను, ఇతర జాతులను యూదులు ఊచకోత కోసి, తమ రాజ్యాన్ని స్థాపించుకున్నారు. ఆ తరువాత కొన్ని శతాబ్దాలకు మళ్లీ అస్సీరియన్లు, బాబిలోనియన్లు ఆ రాజ్యాన్ని విధ్వంసం చేసి యూదు జనాభానంతటినీ బానిసలుగా తరలించుకుపోగా, క్రీ.పూ. 5వ శతాబ్ది ప్రాంతంలో పర్షియన్ చక్రవర్తి సైరస్ అనుగ్రహంతో మళ్లీ ఆ భూమిలోకే వచ్చి జెరూసలెంలో గుడి, కోట కట్టుకొని బతకడం మొదలుపెట్టారు.

# అందరి సహకారం వల్లే సంఘం అభివృద్ధికి కృషి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** అందరి సహకారం వల్లే సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నామని వ్యవసాయదారుల సేవా సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం శామీర్ పేట లోని వ్యవసాయదారుల రైతు సేవా సహకార సంఘం 41వ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు 40 సర్వసభ్య సమావేశాలు జరుపుకున్నామని, 2022–23 తేది నాటికి అర్ధ సంవత్సర వార్షిక నివేదిక గురించి చర్చించామన్నారు. తమ పాలకవర్గ హయాంలో సంఘం గత 3 సంవత్సరాలుగా లాబాల బాటలో ముందుకు వెళుతుందన్నారు. సంఘం ఆధ్వర్యంలో గోదాములు, అగ్రి ఔట్లెట్ లు నిర్మించుకున్నామని చెప్పారు. రైతుల సౌకర్యార్థం అలియబాద్, మూడు చింతలపల్లి గ్రామాలలో ఎరువుల దుకాణం ఏర్పాటు చేశామని తెలిపారు. టీఎస్ సిఏబీ పైలట్ ప్రాజెక్టులకు సంఘాన్ని ఎంపిక చేశారని చెప్పారు. ఈ సంఘాన్ని అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తామని, ప్రతి ఒక్కరు సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి రుణమాఫీ డబ్బులు అందజేసిన సంఘం చైర్మన్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** వ్యవసాయదారుల సేవా సహకార సంఘ సభ్యుడు మరణించడంతో అతని కుటుంబానికి రుణమాఫీ డబ్బులను చైర్మన్ మధుకర్ రెడ్డి బుధవారం అందజేశారు. మండల కేంద్రం శామిర్ పేట్ లోని రైతు సేవా సహకార సంఘం సభ్యుడు, బాబా గూడ గ్రామానికి చెందిన పేరుపల్లి నర్సింహ ఇటీవల మరణించాడు. అతని కుమారుడు పేరుపల్లి లక్ష్మయ్య కు రుణమాఫీ డబ్బులు రూ. 26,844 రూపాయలను సంఘం చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, సీఈఓ, రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు


## - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం



**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్లో ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్, ఏర్పాటు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ఇరవై నాలుగు గంటలు పని చేసే విధంగా ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బు తరలింపులు, ఇతర ప్రలోభాలకు గురి చేసినట్లు ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందచేయాలని, అందుకు సంబంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

# అభిమానంతో ఘనంగా ఉపాధ్యాయుడి పదవి విరమణ

**శామీర్ పేట (గరుడ వార్త) :** జీవశాస్త్రం ఉపాధ్యాయుడు గోపాల్ కిషన్ రావుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అంతా కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు. శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం బోధించిన ఎం గోపాల్ కిషన్ రావు పదవీ విరమణ కార్యక్రమం బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి విచ్చేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. అలాగే టీ పీ ఆర్ టీ యూ తెలంగాణ మేడ్చల్ –మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు టి. శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు యం మోహన్ రెడ్డి, కాప్రా మండల అధ్యక్షుడు యన్. మల్లేశం, శామీర్ పేట్ మండల అధ్యక్షుడు యం. వెంకటేశం, శామీర్ పేట్ మండల మాజీ అధ్యక్షుడు రామిడి భూపాల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి రాష్ట్ర బాధ్యులు బి. ఆషారాణి, వి. మాధవి, జి పుష్పలత, రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు.



# త్రిముఖ పోటీ- రేసులో నెగ్గేదెవరు, తగ్గేదెవరో!

వరంగల్: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో పోటీ చేస్తున్న వారంతా ఎంపీలుగా పనిచేసిన వారే. వీరంతా మరోసారి అదృష్టాన్ని పరీక్షించుబోతున్నారు. ఆ పార్లమెంట్ నియోజకవర్గమే మహబూబాబాద్. మూడు ప్రధాన పార్టీ నుండి పోటీ చేసేవారు ఎంపీలుగా చేయడంతోపాటు ముగ్గురు ఒకే సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు కావడంతో గెలుపు ఎవరిదనే ఉత్కంఠ నెలకొంది. మహబూబాబాద్ నియోజకవర్గంలో ముగ్గురి మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. ఈ నియోజక వర్గంలో ఆదివాసి గిరిజనులు, లంబాడీ గిరిజన ఓట్లు ఎక్కువ. అంతేకాకుండా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుకొని ఉంది. ఇన్ని ప్రాధాన్యతలు ఉన్న ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలన్ని ఇక్కడినుంచి ప్రాతినిధ్యం వహించిన వారిని రంగంలోకి దింపాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా, మంత్రిగా పనిచేసిన బలరాం నాయక్, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, బీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్ లు బరిలో ఉన్నారు. దీంతో త్రిముఖ పోటీ నెలకొంది. వీరంతా గతంలో ప్రజలకు హామీల మీద హామీలు ఇచ్చిన వారే. బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, లంబాడీల 12 శాతం రిజ్వేషన్లు, పోడు భూములకు పట్టాలు ఇలా అనేక హామీలు ఇచ్చారు. ఇవ్వని నెరవేరాయా... పాత హామీలతో ప్రజల్లోకి వెళ్తారా అనేది ప్రచారం మొదలుపెడితే తెలియనుంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లంద, భద్రాచలం అసెంబ్లీ నియోజకర్గాలు వస్తాయి. ఇందులో నర్సంపేట తప్ప మిగితా ఆరు నియోజకవర్గాలు ఎస్టీ స్థానాలు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం మినహా ఆరు స్థానాలలో కైవసం చేసుకుంది. గెలుపే ఎవరి ధీమా వారే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆరుగురు ఎమ్మెల్యే లు కాంగ్రెస్ వారే కాబట్టి గెలుపు పై దీమాతో ఉన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అరు గ్యారెంటీలు విజయానికి బాటలు వేస్తాయనుకుంటున్నారు. ఇక బీఆర్ఎస్ విజయం తమదే అనే భావనలో ఉన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన నాటి నుండి మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలు రెండు సార్లు గెలిపించారని మూడవసారి సైతం గెలిపిస్తరని, 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు కలిసివస్తాయనే దీమాలో ఉన్నారు. కాంగ్రెస్, బీ అర్ ఎస్ పార్టీ లను పక్కన పెట్టి ఈ సారి బీజేపీ కు పట్టంకడతారని, అసెంబ్లీ ఎన్నికలకు , పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ని కోరుకుంటున్నారని కాషాయం పార్టీ భావిస్తోంది. ఇలా తమ బలాబలాలను బేరీజు వేసుకుని గెలుపుకోసం వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు మూడు పార్టీ అభ్యర్థులు. అత్యధికంగా ఎస్టీ ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానం మహబూబాబాద్. ఎస్టీల్లో ఆదివాసి గిరిజనులు, లంబాడీ గిరిజనులు ఉంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ స్థానానికి పోటీ పెరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీతారామ్ నాయక్ మొదటి ఎంపీగా గెలుపొందగా, మాలోత్ కవిత గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచి ప్రస్తుతం సిట్టింగ్‌గా ఉన్నారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఇప్పుడు ఎంపీ ఎన్నికలు అనూహ్యంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 14 లక్షల 28 వేల ఓట్లు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత సుమారు 1 లక్ష 46 మెజారిటీ గెలుపొందింది.

# వివేకా హత్యపై వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు..

అమరావతి : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హంతకుడికి ఏపీలోని ప్రతిపక్షాలు మద్దతు పలుకుతున్నాయని సీఎం వైఎస్ జగన్ దుయ్యబట్టారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన‘ మేమంతా సిద్ధం’ ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైఎస్ వివేకాను ఎవరూ చంపించారో కూడా అందరికీ తెలుసని, వివేకా బాబాయ్‌ను చంపిన హంతకులు జైల్లో ఉండాలి. కానీ చంద్రబాబు మనుషులు మద్దతు తెలుపుతున్నారని మండిపడ్డారు. వీరి మద్దతు కోసం రాజకీయ స్వార్థంతో తపించిపోతున్నా వాళ్లు కూడా హంతకుడికి నిసిగ్గుగా మద్దతు ఇస్తున్నారని వెల్లడించారు. చిన్నాన్నను అన్యాయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించిన వ్యక్తులతో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారని పరోక్షంగా వైఎస్ షర్మిల, సునిత గురించి వ్యాఖ్యనించారు. పేదల అభివృద్ధిని అడ్డుకుంటున్న వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. మే 13న ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అబద్దాలు, కుట్రలకు, మోసాలకు పాల్పడే వారు ఏకమయ్యారని,




ప్రజలకు మంచి చేయని పార్టీలన్నీ ఏకమై పోటీ చేస్తున్నాయని ఆరోపించారు. జగన్ అనే ఒక్క వ్యక్తిపై రాష్ట్ర పార్టీలతో పాటు రెండు జాతీయ పార్టీలను తీసుకొచ్చి పోటీ చేస్తున్నాయని అన్నారు. ఒంటరిగా తనను ఎదుర్కొనే ధైర్యం వారికి లేదని విమర్శించారు.

# ‘ఐదేళ్లలో 25 లక్షల ఉద్యోగాలిస్తాం!’



తాము అధికారంలోకి వస్తే వచ్చే ఐదేళ్లలో 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ప్రజాగళం యాత్రలో భాగంగా ఆయన పలమనేరులో మాట్లాడుతూ యువతరం ఆశలను జగన్ వమ్ము చేశారని విమర్శించారు. రాయలసీమ అభివృద్ధి కోసం జగన్ చేసింది శూన్యమన్నారు. అనంతపురంలో కియా పరిశ్రమ ఏర్పాటుకు తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని చెప్పారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, ఆ ప్రాజెక్టులను తాము అభివృద్ధి చేశామని చంద్రబాబు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ రాయలసీమ ద్రోహి అని చంద్రబాబు అభివర్ణించారు. మే 13తో రాష్ట్రానికి పట్టిన జగన్ శని వదిలిపోతుందన్నారు.

# భారత్‌లోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతే: అంతర్జాతీయ కార్మిక సంస్థ

న్యూఢిల్లీ: భారత్‌లోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) పేర్కొంది. 2022లో భారత్‌లోని మొత్తం నిరుద్యోగ జనాభాలో యువత 83 శాతం మంది ఉన్నారని తెలిపింది. ఐఎల్‌వో, ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డీ) సంయుక్తంగా రూపొందించిన ‘ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024’ను చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ (సీఈఏ) వీ అనంత నాగేశ్వరన్ మంగళవారం విడుదల చేశారు. కాగా, నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువకులు 2000లో 54.2 శాతం మంది ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి పెరిగినట్లు ఈ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో పురుషుల (62.2 శాతం) కంటే స్త్రీలు (76.7 శాతం) ఎక్కువగా ఉన్నారని తెలిపింది. భారత్‌లోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని ఈ రిపోర్ట్ పేర్కొంది.




2000 నుంచి 2019 వరకు యువకుల ఉపాధి, ఉపాధి పెరుగుదల తక్కువగా కనిపించిందని పరిశోధకులు గుర్తించారు. కరోనా మహమ్మారి దీనికి కారణమని అంచనా వేశారు.


# మళ్లీ బాజిరెడ్డి, గోవర్ధన్ కుటుంబాల మధ్యే

నిజామాబాద్: ఉత్తర తెలంగాణలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం హాట్ సీట్ మారిపోయింది. ఇక్కడ బీజేపీ తరపున సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పోటీ చేస్తుంటే... బీఆర్ఎస్ పార్టీ తరపున ఆ పార్టీ సీనియర్ నేత బాజిరెడ్డి గోవర్ధన్ బరిలోకి దిగుతున్నారు. ధర్మపురి అర్వింద్, బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబాల మధ్య దశాబ్దాలుగా రాజకీయ వైరం ఉంది. దీంతో ఈ ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో నిరూపించుకోవడానికి సమాయత్తం అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రాజకీయ ఉద్దండుగులు ఓ వెలుగు వెలిగారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో డి.శ్రీనివాస్‌తో బాజిరెడ్డి గోవర్ధన్ తలపడ్డారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డీఎస్ పై బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్...26 వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో...డిఎస్ తనయుడు ఎంపీ అర్వింద్‌తో పోటీకి సై అంటున్నారు బాజిరెడ్డి గోవర్ధన్. బాజిరెడ్డి రాజకీయాల్లో తలపండిన నేతగా గుర్తింపు పొందారు. తనకంటే జూనియర్‌గా ఉన్న అర్వింద్ బరిలోకి దిగడంతో...రాష్ట్ర రాజకీయ నేతలంతా నిజామాబాద్ వైపు చూసేలా చేస్తున్నాయి. ఇద్దరూ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారే. బీజేపీలో కీలక నేతగా ఉన్న అర్వింద్.. రాజకీయాల్లో బాజిరెడ్డితో పోలిస్తే జూనియరే.. ఈ ఎన్నికల్లో జూనియర్ కు అవకాశం ఇస్తారా.. సీనియర్ కు పట్టం కడతారా ? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇద్దరు మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావడంతో...ఆ సామాజిక వర్గం ఓట్లను చీల్చడానికే బాజిరెడ్డిని బీఆర్ఎస్ బరిలోకి దించిందన్న ప్రచారం జరుగుతోంది. మాజీ పీసీసీ చీఫ్ డి.శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబాల మధ్య ఏళ్లుగా రాజకీయ వైరం ఉంది. ఇద్దరు కాంగ్రెస్‌లో పని చేసినప్పటికీ...ప్రత్యర్థులుగా జిల్లాలో, రాష్ట్రంలో రాజకీయాలు నడిపారు. పీసీసీ అధ్యక్షుడి తనను తనను రాజకీయంగా అణగదొక్కేందుకు ధర్మపురి శ్రీనివాస్ కుట్రలు చేశారని బాజిరెడ్డి గోవర్ధన్ పలువురి వద్ద చెప్పుకున్నారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో డీఎస్‌తో పొసగక.. పార్టీ మారి ఆయనపైనే పోటీ చేశారు. 2014 ఎన్నికల్లో ఓడించి...డీఎస్ పై పైచేయి సాధించారు.సీన్ కట్ చేస్తే ఇప్పుడు డీఎస్ చిన్న కుమారుడు బాజిరెడ్డి పోటీకి దిగారు. ధర్మపురి శ్రీనివాస్ ను ఓడించిన బాజిరెడ్డి గోవర్ధన్...కుమారుడు ఎంపీ అర్వింద్ ను ఎలాగైనా ఓడించాలనే లక్ష్యంతో వ్యూహాలు రచిస్తున్నారు. అప్పట్లోనే డీఎస్‌ను లైట్ తీసుకున్న బాజిరెడ్డి...ఆయన కుమారున్ని ఓడించడమే తన ధ్యేయమని ప్రచారం చేస్తున్నారు. ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బాజిరెడ్డి...2023 అసెంబ్లీ మొన్నటి ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఐతే ఇప్పుడు ఎంపీగా బరిలో నిలిచి డీఎస్ ఫ్యామిలీని మరో సారి ఢీ కొట్టబోతున్నారు. 2014 ఎన్నికల్లో డీ శ్రీనివాస్ ను ఓడించిన బాజిరెడ్డి...2024 ఎన్నికల్లో అర్వింద్ ను కూడా ఓడిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గం నుంచి పోటీ టీడీపీ అభ్యర్థిపై గెలుపొందారు. 2004 బాన్సువాడ నియోజకవర్గంలో విజయం సాధించి...రెండోసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2014, 2018 ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి...బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించారు. ఆర్టీసీ ఛైర్మన్ గానూ పని చేశారు.

# ఖాకీ మాటున ట్యాపింగ్ దందా

హైదరాబాద్: వాళ్లు ఖాకీలు కాదు.. ఖతర్నాక్ రౌడీలు.. ప్రభుత్వ పెద్దలు చెప్పిందే వారికి వేదం. చట్టాన్ని చుట్టంగా మార్చుకొని.. ప్రజల కోసం కాకుండా.. అమాత్యుల కోసం పనిచేసి.. ఇప్పుడు కటకటాల్లోకి వెళ్లారు. అయితే ఖాకీ డ్రెస్‌ను అడ్డంగా పెట్టుకొని చేసిన దారుణాలు, దందాల గుట్టు రట్టైంది. విపక్ష నేతలనే కాదు.. ఇంకా చాలా అంశాలపై జరిగిందీ ఈ ట్యాపింగ్ దందా. అంతేకాదు కొందరు సూత్రధారుల పేర్లు కూడా బయటికి వచ్చాయి.ఇప్పటివరకు మనమనుకున్నదేంటి.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు విపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేశారు. కానీ విషయం మరింత ఉంది. తవ్వుతున్న కొద్ది అన్ని షాకింగ్ విషయాలే. ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న కీ ప్లేయర్లు కాగా.. ఈ ట్యాపింగ్ టీమ్‌కు కెప్టెన్లుగా వ్యవహరించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు.. వీరు నేతల ఫోన్లు మాత్రమే కాదు. రియల్ ఎస్టేట్ పెద్దలు.. వ్యాపారులు, హవాలా చేసేవారిని కూడా.. టార్గెట్ చేసింది ఈ ట్యాపింగ్ ముఠా.ఏం చేస్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? తమ పార్టీ నేతలను ఏమైనా సంప్రదిస్తున్నారా? ఎవరెవరు ఏ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు? ఇలా కొన్ని డౌట్స్‌తనేతల ఫోన్లను ట్యాప్ చేశారనుకుందాం. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, హవాలా దందా చేసే వారి ఫోన్లను ట్యాప్ చేయడం ఎందుకు? ఇప్పుడీ క్వశ్చనే కాస్త ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఒక్కసారి ఫ్లాష్‌బ్యాక్‌లోకి అప్పుడు టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆరోపణలను రిమైండ్ చేసుకోవాలి.ఇవే అప్పుడు ఆయన చేసిన అలిగేషన్స్. అప్పటి అలిగేషన్స్‌కు.. ఇప్పుడు బయటపడుతున్న విషయాలకు లింక్ ఉన్నట్టు అనిపిస్తోంది కదూ. ఫండ్స్ మరే ఇతర పార్టీకి వెళ్లకుండా అడ్డుకోవడం ఫస్ట్ టార్గెట్ అయితే.. ఆ ఫండ్స్ మొత్తం బీఆర్ఎస్‌కే రావడం సెకండ్ టార్గెట్. ఇదే కాన్సెప్ట్‌తో ట్యాపింగ్ దందా కొనసాగిందన్న ఆరోపణలకు ఇప్పుడు బలం చేకూరింది. 36 మంది రియల్‌ఎస్టేట్ బిల్డర్లు.. జ్యువెలరీ వ్యాపారుల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. ఇదీ అఫిషియల్ ఇన్ఫర్మేషన్.. ఫోన్లు చేయడం.. డబ్బులు డిమాండ్ చేయడం.. ఫలానా నేతతో ఎందుకు మాట్లాడుతున్నావని బెదిరించడం. ఇవీ ఇప్పటి వరకు తెలిసిన విషయాలు.. మరిన్ని విషయాలు బయటికి రావాల్సి ఉంది.ప్రస్తుతం విచారణలో నోరు తెరుస్తున్నారు అధికారులు.. ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు చెప్తేనే ఫోన్ ట్యాప్ చేశారు. భుజంగరావు, తిరుపతన్న ఇచ్చిన నెంబర్స్ కూడా ట్యాప్ చేశాను. మా కాన్సన్‌ట్రేషన్ మొత్తం నేతల కదలికలు, నిధుల సమీకరణ.. సోసైటీ పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్న కొందరి ఫోన్లు కూడా ట్యాప్ చేశాం. చేసిందంతా ఉన్నతాధికారులు చెప్పారనే.. ఇదీ పోలీసుల విచారణలో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు చెప్పిన విషయాలు. అంతేకాదు హార్డ్ డిస్కులు ఎందుకు పనికిరాకుండా డిస్ట్రాయ్ చేసి.. ఆ ముక్కలను వెళ్లి మూసీలో నిమజ్జనం చేశామన్నారు ప్రణీత్‌రావు.మరో కీలక అధికారి కూడా భుజంగరావు కూడా నోరు తెరుస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన ఓ కీలక నేత ఇచ్చిన నెంబర్స్‌ను మాత్రమే ట్యాప్ చేశాను. ఆ నేతలిచ్చిన నంబర్స్.. ప్రణీత్‌రావుకు.. ప్రణీత్‌రావు ఇచ్చిన ఇన్ఫోని.. మళ్లీ బీఆర్ఎస్ నేతకు అందించాడు. ఈ ఆపరేషన్ అంతా ఎలా జరిగిందో విచారణలో పూసగుచ్చినట్టు చెప్పారు భుజంగరావు.సో.. ఇద్దరి స్టేట్‌మెంట్స్‌ను చూస్తే.. బీఆర్ఎస్ నేతలు, ఖాకీ పెద్దలు, వీరి డైరెక్షన్‌లోనే జరిగింది ఈ దందా అంతా. ప్రస్తుతం రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావులో యూఎస్‌లో ఉన్నారు.

# ‘దక్షిణ’ ద్వారం తెరుచుకుంటుందా...?




శివుడూ పార్వతీ పెళ్లిచేసుకుంటుంటే, అంబానీ చిన్న కొడుకు పెళ్లికి వచ్చినట్టుగా, పొలోమంటూ దేవలోకంలోని విఐపీలు అందరూ హిమాలయాలకు వెళ్లారట. ఉత్తరం దిక్కున బరువు ఎక్కువై భూమి ఒకవైపు ఒరిగిపోవడం మొదలుపెట్టింది. దక్షిణంవైపు బరువు పడితే కానీ, తూకం సరిపోదని అనుకుని అగస్త్యముని దక్షిణాదికి వచ్చి, బేలన్స్ చేశాడట. ఇదికాక మరొక కథ కూడా ఉంది. వింధ్య పర్వతం అడ్డూఆపూ లేకుండా నిలువుగా పెరిగిపోవడం మొదలు పెట్టిందట. ఆకాశంలోకి చొచ్చుకువెళ్లి సూర్యుడికీ చంద్రుడికీ కూడా అడ్డుపడి, గ్రహగతులు ఆగిపోయేట్టు చేసిందట. ఉత్తరానికీ దక్షిణానికీ రాకపోకలు కూడా అసాధ్యమయ్యాయట. లోకమంతా వచ్చి మొరపెట్టుకుంటే, అగస్త్యుడు వింధ్య దగ్గరికి వచ్చి, నేను దక్షిణం వైపు పోవాలి దారివ్వమని అడిగాడు. అగస్త్యుడంటేనే పర్వతాలనే కదిలించగలవాడు అని అర్థం కదా, అందుకని గౌరవంగా, వింధ్యుడు తలవంచి, తన ఎత్తు తగ్గించుకున్నాడు. నేను మళ్లీ దక్షిణం నుంచి ఉత్తరం వైపుకు తిరిగివెడతాను, అప్పటిదాకా ఇట్లాగే ఉండు అని అగస్త్యుడు చెప్పాడు. అగస్త్యుడు తిరిగి ఉత్తరదిక్కు వెళ్లలేదు. వంగిపోయిన వింధ్య అట్లాగే, దక్షిణానికి దారి ఇస్తూ మిగిలిపోయింది. దక్షిణం వాళ్లు, ముఖ్యంగా తమిళుల కథలో కొన్ని చేర్పులుంటాయి. తమిళుల మొదటి వ్యాకరణం పేరు అగత్తియం. రాసింది అగస్త్యుడు. అతను ఉత్తరాది నుంచి వస్తే వచ్చాడు కానీ, దక్షిణంలో స్థిరపడి, ద్రావిడం నేర్చుకుని భాషకు సేవ చేశాడు. ఆర్యద్రావిడ సమాజాలకు మధ్య అవరోధాలను తొలగించి, ఉత్తరం వారు దక్షిణానికి వలసరావడానికి, దక్షిణాన్ని లోబరచుకోవడానికి అగస్త్యుడిని ఒక సంకేతంగా చెప్పేవాళ్లు ఉన్నారు. బలిచక్రవర్తి కథ కూడా అటువంటిదే అంటారు! ప్రధానమైన ద్రావిడ భాషలు మాట్లాడే ప్రాంతాలు భారతదేశంలో దక్షిణంలో ఉన్న మాట నిజమే కానీ, అంతమాత్రమే చెబితే సరిపోదు. మూడువైపులా సముద్రం ఆవరించిన ద్వీపకల్ప భాగంలో ఉన్నాయని కూడా చెప్పుకోవాలి. మ?ధ్య ఆసియా నుంచి ఉత్తరభారతంలోకి ప్రవేశించిన ఆర్యులు ఐదునదుల మైదానాల నుంచి క్రమంగా గంగాయమునా బేసిన్‌లోకి విస్తరించి తమదైన నాగరికతను నిర్మించుకున్నారు. తమ ప్రస్థానాన్ని దక్షిణాదికి కొనసాగించడం వారికి అంత సులభం కాలేదు. వంగ దేశం నుంచి సముద్రతీరం గుండా ఓఢ్రదేశం మీదుగా దక్షిణానికి రావడం కూడా ఏమంత సులువు కాలేదు. మరణానంతర వైతరిణి ఒరిస్సాలోనే ఉందట. వింధ్యపర్వతశ్రేణి, దండకారణ్యం నైసర్గిక కుడ్యాలుగా నిలిచాయి. అశోకుడు ఆంధ్ర, కర్ణాటకలలో కూడా శిలాశాసనాలు వేశాడు కానీ, ఈ ప్రాంతాలు మగధలో భాగమయ్యాయో లేదో చెప్పలేము. మౌర్యులు, శాలివాహనులు, కాకతీయులు, మొగలులు, కుతుబ్ షాహిలు దిగువకు దూసుకుపోయారు కానీ, దక్షిణాన ఎంతో కొంత కొస అజేయంగానే మిగిలిపోయింది. భారతీయ జనతాపార్టీ పదేళ్ల రాజసూయంలో కూడా దక్షిణాగ్ర భాగం ఇంకా స్వాధీనం కాలేదు. దక్షిణ రాష్ట్రాలలో కలిగే ప్రయోజనానికి మించి నరేంద్రమోదీ ఎక్కువ కష్టపడుతున్నారు. ‘సౌత్ పుష్’ అంటున్నది జాతీయ ఇంగ్లీషు మీడియా. కొరకరాని కొయ్యగా ఉన్న దక్షిణాదిని ఈసారి లొంగదీసుకోవాలని ఆయన పట్టుదలగా ఉన్నారని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా దేశమంతటికీ తన రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించినా, ఆ పార్టీలో కూడా ఉత్తరాది నాయకత్వానిదే పైచేయి అయినా, స్థానికంగా అటానమీని అనుమతించింది. అనేక రంగాలలో ఉత్తరాది ఆధిపత్యానికి తానొక రాయబారిగా కాంగ్రెస్ వ్యవహరించలేదు. దక్షిణభారతంలో వ్యక్తమైన స్థానిక ఆకాంక్షలను నెరవేర్చింది, భయాలను గౌరవించింది. ప్రాంతీయ పార్టీ చేతిలో ఓడిపోవడం తమిళనాడుతోనే కాంగ్రెస్ మొదటిసారిగా రుచిచూసింది. బీజేపీ పరిస్థితి వేరు. అతి బలహీనంగా ఉన్న కాలం నుంచి (జనసంఘంగా ఉన్నప్పుడుకూడా) దాన్ని ఉత్తరాది పార్టీగానే దక్షిణాది జనం భావించారు. ఎమర్జెన్సీ తరువాత కానీ, 1980 దశకం చివరలో కానీ ఉత్తరాది మధ్యే వాద పార్టీ ప్రభంజనాలు దక్షిణాదిని పెద్దగా కదిలించలేదు. తమ జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం, ‘ప్రగతిశీల’ భారతంలో విజయం కోసం భారతీయ జనతాపార్టీకి బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాలలోను గెలుపు కావాలి. అతి సూక్ష్మ స్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన ‘శక్తి’ బీజేపీకి ఉంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారి ప్రయత్నాన్ని మెచ్చుకోవచ్చు. అశోకుడు కాకపోయినా, హర్షుడు కొంత, ఔరంగజేబు మరికొంత దక్షిణంలోకి చొచ్చుకువచ్చి ఆ తరువాత ఆగిపోయారు. గోవా ఎట్లాగూ భౌగోళికంగా తప్ప సాంస్కృతికంగా దక్షిణం కాదు. తక్కిన ఐదు రాష్ట్రాలూ ఉత్తరాది ప్రభావం నుంచి సమానంగా రక్షించుకున్నాయని చెప్పలేము. కర్ణాటక విజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 2014లోనే ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో ప్రభావశీలమైన ఉనికితో ఎప్పటి నుంచో ఉంటూ, గత పార్లమెంటు ఎన్నికలలో నాలుగు స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో పెద్ద విజయవిస్తరణ చేసుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. మరి కొత్తగా, దక్షిణ ద్వారాన్ని బద్దలు కొట్టడమనే ఘనకార్యంలో మోదీ ప్రస్తుతం ఉన్నారని అనడం సమంజసమేనా? అక్కడక్కడా బలంగానో, బలహీనంగానో ఉనికిలో ఉన్నప్పటికీ, సారాంశంలో దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. వింధ్యపర్వతం ఎక్కడున్నదో గుర్తించి, దాన్ని వంచగలిగితే, దక్షిణంలోకి మహాద్వారం తెరుచుకుంటుందని ఆశిస్తున్నది. అంచుల్లో పలచబడుతున్నప్పటికీ, లోలోపలి అడవి దట్టంగానే మిగిలినట్టు, దక్షిణాదిలో కూడా కొంత అతి దక్షిణం ఉన్నది. భావపరంగానూ, భౌగోళికంగానూ కూడా ఉత్తరత్వానికి కొరుకుడుపడని కంచుకోటలు దక్షిణంలో మిగిలే ఉన్నాయి. వాటిని కొట్టగలిగితే, గంగా కావేరీ అనుసంధానం జరిగినట్టే. బీజేపీకి, మోదీకి అదే అంతిమలక్ష్యం కావచ్చును కానీ, ప్రస్తుతం దానిమీదే గురిపెట్టారనడం సరికాదు. ఎందుకంటే, మోదీ ‘సౌత్ పుష్’ దాడి వ్యూహం కాదు. ఆత్మరక్షణా వ్యూహం మాత్రమే. ఉత్తరాదిలో ఈ సారి తరిగిపోయే అవకాశమున్న సంఖ్యను దక్షణాదిలో భర్తీ చేసుకోవడం కోసం మాత్రమే ఈ ప్రత్యేక ప్రయత్నం. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి కొత్త ఆశ ఏమీ లేదు. ఆ రెండు రాష్ట్రాలలో గతం కంటె నాలుగు ఓట్లు పెంచుకోవడమే లక్ష్యం. అతి దక్షిణం అని భౌగోళికంగా చెప్పగలిగే రాష్ట్రాలు ఆ రెండూ. కర్ణాటకలో ఒకవేళ కాంగ్రెస్ మీద విముఖత కలిగినా, గతంలో ఉన్న బలాన్ని దాదాపుగా నిలుపుకోవడమే తప్ప అదనపు ప్రయోజనం లేదు. సాంస్కృతికంగా, సామాజికంగా ఆ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు ఈ పాటికే ఉత్తరాది ప్రభావంలో పడిపోయాయి. కొత్తగా భావజాల పరంగా గెలుచుకునే ప్రాంతాలు, వర్గాలు ప్రస్తుతం అయితే లేవు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధించినప్పటికీ, అందులో బీజేపీ పాలు అతి తక్కువ.

# విద్యుత్ కోతలపై గరం..గరం.....!

**యాదగిరిగుట్ట :** విద్యుత కోతలపై మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య చర్చ గరం..గరంగా సాగింది. ‘ఆధ్యాత్మిక నగరిలో విద్యుత్ కోతలు’ అనే శీర్షికతో ఈ నెల 23న ‘ఆంధ్రజ్యోతి’లో కథనం ప్రచురితం కావడంతో మండల సర్వసభ్య సమావేశంలో విద్యుత్ అధికారులపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గుట్ట మండల పరిషత్ సమావేశంలో మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే అధికార, ప్రతి పక్షాలకు చెందిన ఎంపీటీసీలు పట్టణ, గ్రామాలలో కరెంట్ కోతలు ఎక్కువయ్యాయని, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండకపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ మీద ఫీజు పోయినా, అది పేలిపోయినా, వైర్లు తెగిపోయినా, ట్రిప్ అయినా లైన్‌మన్లు, సిబ్బంది స్థానికంగా ఉండకపోవడంతో వాటికి మరమత్మలు చేయడానికి గంటల తరబడి విద్యుత్ సరఫర నిలిపోతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్‌ద్వారా సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే స్విచ్ ఆఫ్, అందుబాటలో లేరని సమాధానం వస్తోందని, వేసవిలో సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీపీ చీర శ్రీశైలం స్థానిక ఏఈ సురేంద్రనాయుడుతో, సిబ్బందితో మాట్లాడారు. సమస్యలు పునరావృతం కాకుండ తగిన చర్యలు తీసుకుంటానని ఏఈ సమాధానం ఇవ్వడంతో ప్రజా ప్రతినిధులు శాంతించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరిపడ వైద్యులు, సిబ్బంది లేకపోవడం, ఉన్నవారు సరిగ్గా రాకపోవడంతో రోగుల బాధలు వర్ణాతీతమని ప్రజా ప్రతినిధులు మెడికల్ ఆఫీసర్‌ను నిలదీశారు. మండలంలో తొమ్మిది సబ్‌సెంటర్లు ఉండగా అందులో ఏడుగురు మాత్రమే వైద్యులు ఉన్నారని, సిబ్బంది కొరత సైతం ఉందని, కొంతవరకు రోగులకు ఇబ్బంది అవుతోందని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎంపీపీ కలుగజేసుకుని ఉన్న విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమస్యలు రాకుండా చూసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఈ విషయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకెళ్లి సరిపోను వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేసి, చర్యలు తీసుకునే విధంగా వివరిస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ వరంగల్ అభ్యర్థిగా రోజుకోపేరు




వరంగల్ : కాంగ్రెస్ వరంగల్ అభ్యర్థిగా రోజుకోపేరు. దీంతో అటు ఆశావహులతో పాటు.. ఇటు కేడర్‌లోనూ గందరగోళం ఏర్పడు తోంది. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ఏకాభి ప్రాయం లేకపోవటంతోనే ఇదంతా జరుగుతోందని, ఏఐసీసీ కూడా ఆచితూచి అడుగులు వేస్తోందన్న చర్చ జరుగుతోంది. నిన్నటి వరకు దొమ్మాటి సాంబ య్యకే టికెట్ ఖరారైందన్న ప్రచారం జరగ్గా.. అనూహ్యంగా సిట్టింగ్ ఎంపీ పసు నూరి దయాకర్ పేరు తెరపైకి రావటం చర్చనీయా ంశమైంది. వరంగల్ టికెట్ కోసం ఈ నియోజకవర్గం నుంచి 50మందికి పైగా క్యూ కట్టినప్పటికి అన్ని వడపోతల తరువాత నలుగురు పేర్లపైనే ప్రధానం గా చర్చ జరిగినట్టు సమాచారం. కాంగ్రెస్ వరంగల్ అభ్యర్థిగా రోజుకోపేరు తెరపైకి వస్తోంది. దీంతో అటు ఆశావహులతో పాటు.. ఇటు కేడర్‌లోనూ గందరగోళం ఏర్పడు తోంది. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ఏకాభి ప్రాయం లేకపోవటంతోనే ఇదంతా జరుగుతోందని, ఏఐసీసీ కూడా ఆచితూచి అడుగులు వేస్తోందన్న చర్చ జరుగుతోంది. నిన్నటి వరకు దొమ్మాటి సాంబ య్యకే టికెట్ ఖరారైందన్న ప్రచారం జరగ్గా.. అనూహ్యంగా సిట్టింగ్ ఎంపీ పసు నూరి దయాకర్ పేరు తెరపైకి రావటం చర్చనీయా ంశమైంది. వరంగల్ టికెట్ కోసం ఈ నియోజకవర్గం నుంచి 50మందికి పైగా క్యూ కట్టినప్పటికి అన్ని వడపోతల తరువాత నలుగురు పేర్లపైనే ప్రధానం గా చర్చ జరిగినట్టు సమాచారం. గురువారం సాయంత్రం కాంగ్రెస్ జాబితా విడుదలగా.. అందులోనూ వరంగల్ అభ్యర్థి ఎవరనేది స్పష్టత రా లేదు. ఇక హెూలీపండుగ తర్వాతే వరంగల్ అభ్య ర్థిత్వం ఎవరనేది తేలుతుందని భావిస్తున్నారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన వరంగల్‌పై కాంగ్రెస్‌లోని ఆశావాహులు భారీ ఆశలు పెట్టు కున్నారు. అత్యధికంగా 42 మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించిన ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ మూడు పేర్లతో జాబితా తయారు చేసి ఏఐసీసీకి నివేదిక పంపించింది. ఈ జాబితాలో గత ఎన్నికల్లో ఎంపీగా పోటీచేసి ఓటమిపాలైన దొమ్మాటి సాంబయ్యతో పాటు స్టేషన్‌ఘనపూర్‌కు చెందిన శనిగపురం ఇందిరా, నమిండ్ల శ్రీనివాస్ పేర్లు ఉన్నట్టు ప్రచారం జరిగింది. అయితే సీఎం రేవంత్ వరంగల్ టికెట్‌ను దొమ్మాటి సాంబయ్యకే ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నారని, మొదటి జాబితాలో ఆయన పేరుంటుందని చర్చ జరిగింది. కానీ అనూహ్యంగా జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు మరో ఇద్దరిముగ్గురు పేర్లను సూచిస్తూ ఏఐసీసీ అగ్రనేతలకు లేఖలు ఫ్యాక్స్ చేశారు. దీంతో తొలిజాబితాలో వరంగల్ టికెట్‌ను పెండింగ్‌లో పెట్టింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరటంతో సమీకరణలు ఒక్కసారిగా మారిపోయాయి. దీంతో టికెట్ ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ ఏర్పడింది. అభ్యర్థిత్వం కోసం అనేక మంది ఆశావాహులు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉండగా.. రాష్ట్ర మంత్రులతో పాటు ఏఐసీసీ అగ్రనేతలు కూడా తమ అనుచరులకు టికెట్ ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండటంతో వరంగల్ టికెట్‌పై ఎడతెగని ఉత్కంఠ కనిపిస్తోంది.

# ఐసియులో గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీ..!



**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీ ఆరోగ్యం క్షీణించడంతో అతనికి చికిత్స అందించడానికి జైలు నుంచి బందా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి అధికారులు తరలించారు. ప్రస్తుతం అన్సారీకి ఐసియులో చికిత్స కొనసాగుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో పోలీసులు మెడికల్ కాలేజీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తన ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ అన్సారీ కోర్టు న్యాయవాదికి లేఖ రాశారు. కొద్ది రోజుల క్రితం ముఖ్తార్ అన్సారీ తన ప్రాణాలకు ముప్పు ఉందని, ముక్తార్ అన్సారీ తనపై విషం ప్రయోగించడానికి కుట్ర జరుగుతున్నదంటూ కోర్టుకు లేఖ ద్వారా విన్నవించారు. ఒక కేసులో ముఖ్తార్ అన్సారీ గత గురువారం కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. అయితే అదే సమయంలో అన్సారీ తనకు ప్రాణహాని ఉందంటూ న్యాయవాది ద్వారా న్యాయమూర్తికి లేఖ పంపారు. మార్చి 19న తనకు ఇచ్చిన ఆహారంలో విషపూరితమైన పదార్థాలు కలిశాయని ముఖ్తార్ అన్సారీ ఆ లేఖలో రాశారు. ఆ ఆహారం తిన్న తర్వాత తాను అస్వస్థతకు గురయ్యానని, తనకు చేతులు, కాళ్ల నరాల్లో విపరీతమైన నొప్పి వచ్చిందని ముఖ్తార్ అన్సారీ ఆ లేఖలో పేర్కొన్నారు. ఆరోజు తాను చనిపోతానేమోనని భయపడ్డానని అన్సారీ లేఖలో వివరించారు. ఈ విషయమై స్పందించిన కోర్టు అన్సారీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు బందా జైలులోని జైలర్, ఇద్దరు డిప్యూటీ జైలర్లను సస్పెండ్ చేసింది. ఘాజీపూర్ నకిలీ ఆయుధాల లైసెన్స్ కేసుకు సంబంధించి ముఖ్తార్ అన్సారీకి కోర్టు జీవిత ఖైదు విధించింది.

## సింగపూర్ ప్రధాని ప్రభృతులతో జై శంకర్ చర్చలు



విదేశాంగ మంత్రి ఎస్.జై శంకర్ సోమవారం సింగపూర్ ప్రధాని లీ హిసెన్ లూంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, ఇతర సీనియర్ మంత్రులతో భేటీ అయ్యారు. వ్యూహాత్మక ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై వారు సుదీర్ఘమైన చర్చలు జరిపారు. ఇండో-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై కూడా వారు చర్చించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం శనివారం సింగపూర్ వచ్చిన జై శంకర్ ఆదివారం ఇక్కడ భారతీయులనుద్దేశించి ప్రసంగించారు. శనివారం పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు 60ఏళ్లు పూర్తయ్యాయని, ఈ సందర్భంగా సింగపూర్ నాయకత్వంతో కూలంకషంగా చర్చలు జరిపామని జై శంకర్ ఎక్స్‌లో తెలిపారు. సోమవారం వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గాన్ కిమ్ యాంగ్‌తో సమావేశమైన జై శంకర్ సెమి కండక్టర్లు, రోదసీ, హరిత ఇంధనం, సరఫరా మార్గాలు, రక్షణ రంగాల గురించి చర్చించారు. ఆర్థిక మంత్రి లారెన్స్ వాంగ్‌తో కూడా ఆయన భేటీ అయ్యారు. తదుపరి ఐఎస్ఎంఆర్ సమావేశానికి అవసరమైన సన్నాహాల గురించి చర్చించినట్లు జై శంకర్ తెలిపారు. జాతీయ భద్రతా సమన్వయ వ్యవహారాల మంత్రి టెయో చీ హియాన్‌తో కూడా సమావేశమైన ఆయన భారత్‌లో వస్తున్న పరివర్తనా మార్పుల గురించి చర్చించారు. ఇతర ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలను కూడా చర్చించినట్లు తెలిపారు.

## త్రిపుర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో 'సేవ్ ది కానిస్టిట్యూషన్' ప్యానెల్ విజయం





న్యూఢిల్లీ: త్రిపుర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సిపిఎం, కాంగ్రెస్ మద్దతు ఉన్న 'సేవ్‌ది కానిస్టిట్యూషన్' ప్యానెల్ ఘన విజయం సాధించింది. బార్ కౌన్సిల్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి స్థానాలకు వరుసగా మృణాల్ కాంతి బిశ్వాస్, సుబ్రతా దేబ్‌నాథ్, కౌశిక్ ఇందు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా అమర్ దెబ్బర్మ, ఉత్పల్ దాస్ ఎన్నికయ్యారు. ఈఎన్నికల్లో బిజెపి మద్దతు కలిగిన మితవాద ప్యానెల్ పరాజయం పాలైంది. మొత్తం 500 మంది ఓటర్లకు గాను 463 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. . మాజీ ముఖ్యమంత్రి, న్యాయవాది సమీర్ రంజన్ బర్మన్, న్యాయవాది శంపా దాస్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నవారిలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి సందీప్ దత్తా చౌదరి తెలిపారు. త్రిపుర ప్రతిపక్ష నేత, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి సేవ్ కాన్‌స్టిట్యూషన్ ఫోరమ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. దీనిని కేవలం ఐదు వందల మంది న్యాయవాదుల ఎన్నికగా మాత్రమే చూడరాదు, మన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న మతోన్మాద బిజెపిపై ఆలోచనా పరులు ఆగ్రహంగా ఉన్నారనడానికి ఇదొక సంకేతం అన్నారు. ఈ విజయం ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో లౌకిక, ప్రజాతంత్ర శక్తులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సభ్యుడు సుదీప్ రారు బర్మన్ హర్షం వ్యక్తం చేశారు. బిజెపి, ఆరెస్సెస్ బారి నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని ఈ తీర్పు తెలియజేస్తోందని అన్నారు.

## భద్రతా మండలి తీర్మానంపై అరబ్బు దేశాల హర్షం




**న్యూయార్క్ :** రంజాన్ సందర్భంగా 'తక్షణ కాల్పుల విరమణ' డిమాండ్ చేస్తూ భద్రతా మండలి మొదటిసారి తీర్మానాన్ని ఆమోదించడం పట్ల అరబ్బు దేశాలు హర్షం వ్యక్తం చేశాయి. శాశ్విత కాల్పుల విరమణ దిశగా వేసిన మొదటి అడుగుగా యెమెన్ దీనిని అభివర్ణించింది. అరబ్ గ్రూప్ తరపున యెమెన్ ప్రతినిధి అబ్దుల్లా అలీ ఫదేల్ అల్-సాదీ మాట్లాడుతూ , తీర్మానానికి మద్దతు ఇస్తున్న 14 దేశాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత కాల్పుల విరమణపై కట్టుబడి తీర్మానానికి దారితీసే తొలి అడుగుగా ఈ తీర్మానాన్ని పరిగణించాలని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణదారులు తమ మారణహౌమ యుద్ధాన్ని కొనసాగిస్తూ, స్త్రీలు మరియు పిల్లలను లక్ష్యంగా చేసుకుని దాడులు సాగిస్తున్నాయి. ఆహార ప్యాకెట్ల కోసం ట్రక్కుల వద్ద బారులు తీరిన వారిని కూడా కాల్చి చంపిన ఇజ్రాయిల్ అమానుష చర్యను ఆయన ఖండించారు. జెరూసలేం సహా పాలస్తీనియన్లపై హింసను ప్రేరేపిస్తున్న ఇజ్రాయెల్ సెటిలర్లపై కఠిన ఆంక్షలు విధించాలని కౌన్సిల్‌కు పిలుపునిచ్చారు. ఈ యుద్ధ నేరాలకు ఇజ్రాయెల్‌ను జవాబుదారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గాజా పై ఇజ్రాయిల్ తాజాగా జరిపిన దాడిలో 50మందికి పైఃగా పాలస్తీనియన్లు మరణించారు. సెంట్రల్ గాజాలోని దేర్ అల్ ప్రాంతంలో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిలో 22మంది చనిపోగా, రఫా నగరంలో మరో 30మంది మరణించారు. ఇప్పటికే దాడుల్లో చాలా భాగం ధ్వంసమైన అల్ షిఫా ఆస్పత్రిని ఇజ్రాయిల్ బలగాలు దిగ్భంధించగా అక్కడ నుండి పారిపోయిన పాలస్తీనియన్లు ఆ దారుణ పరిస్థితులను గుర్తు చేసుకుని భయ కంపితులవుతున్నారు. ఇజ్రాయిల్ ట్యాంకులు, సాయుధ బుల్డోజర్లు నాలుగు మృత దేహాలను తొక్కుకుంటూ అంబులెన్సులు వెళ్లాయని వారు చెప్పారు.


## కుటుంబాలకు కుటుంబాలే బలి...



**రఫా :** గాజాలో ఇజ్రాయెల్ వైమానిక, భూతల దాడులతో రోజూ అనేక మంది మరణిస్తున్నారు.కుటుంబాలకు కుటుంబాలే హతమవుతున్నాయి. గాజా మధ్య ప్రాంతంలోని డెయిర్ అల్-బలాలో ఉన్న ఒక అపార్టుమెంట్‌పై ఆదివారం జరిగిన దాడిలో రెండు కుటుంబాలకు చెందిన 21 మంది మరణించారు. రఫాలో జరిగిన దాడిలో 30 మంది మృతి చెందారు. డెయిర్ అల్-బలాలో సల్మాన్ అనే వ్యక్తి కుటుంబానికి చెందిన 10 మంది, బుహెసీ కుటుంబానికి చెందిన 11 మంది మరణించారు. రఫాలో చనిపోయిన 30 మందిలో 10 మంది చిన్నారులు, 11 మంది మహిళలు ఉన్నారు. గాజాలోని ఖాన్‌యూనిస్‌లో ఉన్న యూరోపియన్ గాజా ఆసుపత్రిలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని అత్యవసర వైద్య బృందం వెల్లడించింది. సుమారు రెండు వారాలపాటు అక్కడి ఉండి చికిత్సలు అందించిన ఈ బృందం అక్కడి పరిస్థితులను వివరించింది. ఈ ఆసుపత్రిని 200 బెడ్ల నుంచి 1000 బెడ్లకు పెంచారు. అయినా సరిపోవడం లేదు. చాలా మంది గాయపడినవారు గాయాలతో చికిత్సకు నోచుకోవడం లేదు. వీరితోపాటు 22,000 మంది పౌరులు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. యెమెన్‌లోని దక్షిణ ప్రాంతంలో అల్‌ఖైదా ఉగ్రవాదులు ఆదివారం రాత్రి జరిపిన దాడిలో ఐదుగురు సైనికులు మరణించారు. అబ్యాన్ ప్రావిన్సులోని వాడీ ఓమ్రాన్ ప్రాంతంలో ఈ దాడి జరిగింది. సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ పేరుతో యెమెన్ దక్షిణ ప్రాంతాన్ని ఈ గ్రూపు పాలిస్తోంది. దానికి యూఏఈ మద్దతుంది.

## అమెరికాపై ఇజ్రాయెల్ గుర్రు..

### శాంతి చర్చల్లో అడుగు వెనక్కి!



గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జరిగిన ఓటింగ్‌కు అమెరికా దూరంగా ఉండడంపై ఇజ్రాయెల్ రగిలిపోతోంది. ఈ క్రమంలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు అడ్డుపుల్ల పడింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ప్రతిపాదించిన డిమాండ్‌ను అమెరికా వీటో ఉపయోగించి వీగిపోయేలా చేయాలని ఇజ్రాయెల్ ఆర్మీ ముందు నుంచే కోరింది. కానీ, అమెరికా పూర్తిగా ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయింది. దీంతో అగ్రరాజ్యంపై ఇజ్రాయెల్ గుర్రుగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమం?లో శాంతి చర్చల కోసం తమ బృందాన్ని అమెరికాకు పంపించాలనుకున్న నిర్ణయంపై ఆ దేశ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ వెనక్కి తగ్గారు.దక్షిణ గాజా నగరమైన రఫాలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు సంబంధించి చర్చల కోసం తమ దేశానికి రావాల్సిందిగా అమెరికా ఇజ్రాయెల్‌ను ఆహ్వానించింది. అయితే తాజా పరిణామాలతోనే ఇజ్రాయెల్ ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.మరోవైపు ఈ తీర్మానం వల్ల ఇజ్రాయెల్‌తో సంబంధాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని యుఎస్ ప్రతినిధి జాన్ కిర్బీ తెలిపారు. ఇరాన్‌తో సహా పలు దేశాలకు దాడులకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ భద్రత, రక్షణ కోసం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన పూర్తి మద్దతును తెలియజేస్తున్నారని వైట్‌హౌస్ జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులేవన్ స్పష్టం చేశారు. ఇక.. గాజా కాల్పుల విమరణను తక్షణమే అమలు చేయాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సోమవారం డిమాండ్ చేసింది. భద్రతా మండలిలోని సమావేశానికి 14 దేశాల సభ్యులు హాజరుకాగా.. అందులో పదిమంది సభ్యులు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

## ఓటుయే బలహీన వర్గాల ఆయుధం....!

దేశంలో 18 ఏళ్లు నిండిన పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు. ఐదేళ్ల మన భవిష్యత్‌ను నిర్ణయించుకునే ఏకైక అస్త్రం. మన ప్రాంతాన్ని పాలించే నాయకున్ని ఎన్నుకునే బ్రహ్మాస్త్రం.వంద శాతం పోలింగ్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వ ప్రయత్నాలు చేస్తున్నా ఓటర్లు మాత్రం ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. పైగా, నేను ఒక్కడినే ఓటు వేయకపోతే మన తలరాతలు మారవు కదా అనే ప్రశ్నతో ఎవరికి వారు సమర్థించుకునే ధోరణి ఎక్కువయింది. వాస్తవానికి, మీ ఒక్క ఓటుతోనే మన తలరాతలు మార్చగలరు. అవును..నిజం. ఐదేళ్లకోసారి మన భవిష్యత్ కోసం ఒక్క గంట కేటాయిస్తే చాలు..నిజంగానే మన తలరాత తో పాటు, చాలా మంది తలరాతలు మారుతాయి. లేదంటే ఓటు వేయడంలో నిర్లిప్తత కారణంగా అనామకులను అందలమెక్కించిన వారవుతారు. గత ఎన్నికలో దాదాపు మూడింట ఒక వంతు మంది గత లోక్‌సభ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా దూరంగా ఉన్నారంటే పరిస్థితి ఎంత ప్రమాదంలో ఉందో అవగతమవుతోంది. దేశంలో 18 ఏళ్లు నిండిన పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు. ఐదేళ్ల మన భవిష్యత్‌ను నిర్ణయించుకునే ఏకైక అస్త్రం. మన ప్రాంతాన్ని పాలించే నాయకున్ని ఎన్నుకునే బ్రహ్మాస్త్రం. వంద శాతం పోలింగ్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వ ప్రయత్నాలు చేస్తున్నా ఓటర్లు మాత్రం ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. పైగా, నేను ఒక్కడినే ఓటు వేయకపోతే మన తలరాతలు మారవు కదా అనే ప్రశ్నతో ఎవరికి వారు సమర్థించుకునే ధోరణి ఎక్కువయింది. వాస్తవానికి, మీ ఒక్క ఓటుతోనే మన తలరాతలు మార్చగలరు. అవును..నిజం. ఐదేళ్లకోసారి మన భవిష్యత్ కోసం ఒక్క గంట కేటాయిస్తే చాలు..నిజంగానే మన తలరాత తో పాటు, చాలా మంది తలరాతలు మారుతాయి. లేదంటే ఓటు వేయడంలో నిర్లిప్తత కారణంగా అనామకులను అందలమెక్కించిన వారవుతారు. గత ఎన్నికలో దాదాపు మూడింట ఒక వంతు మంది గత లోక్‌సభ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా దూరంగా ఉన్నారంటే పరిస్థితి ఎంత ప్రమాదంలో ఉందో అవగతమవుతోంది. ఓటేసినప్పుడే ప్రజాప్రతినిధిని నిగ్గదీసి, నిలదీసే హక్కు ఉంటుందని యువతరం తెలుసుకోవాలి. ఓటర్లను తరలించడానికి, ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయడానికి ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా ఆశించినంత ఫలితాలు రావడం లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ ఓటర్ల కంటే పట్టణ ఓటర్లే తమ హక్కు వినియోగంపై అలసత్వం ప్రదర్శిస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికలు మినహా సాధారణ ఎన్నికల్లో పోలింగ్ 75 శాతం మించడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో యువత అవగాహన పెంచుకోవాలి. అందుకే నేషనల్ ఓటర్స్ డే 2023లో ఎన్నికల కమిషన్ 'నథింగ్ లైక్ ఓటింగ్ ..ఐ ఓట్ ఫర్ ష్యూర్'. ఓటేయడం కన్నా విలువైంది ఏదీ లేదు.. నేను కచ్చితంగా ఓటేస్తాను అనే థీమ్‌ను ప్రచారం చేసింది. సుదీర్ఘ కాలం క్యూలైన్‌లో ఉండి ఓటు వేయవలసి రావడం కూడా యువతీయువకుల అనాసక్తికి ప్రధాన కారణం. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది 60 దేశాల్లో 400 కోట్ల మంది ఓట్ల మహా యజ్ఞంలో పాలు పంచుకుంటున్నారు. ఓటు వేయకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడం తో పాటు ఇతరులకు నష్టం చేసిన వారిగా మిగులుతాం". 2024 సార్వత్రిక ఎన్నికల మహాకుంభమేళలో 97 కోట్ల మంది ఓటర్లు తమ వజ్రాయుధాన్ని వినియోగించుకోబోతున్నారు. ఓటర్లలో 29 శాతం మంది 18 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు యువతరమే. 2,660 రాజకీయ పార్టీలు పాల్గొనే ఈ ఎన్నికలు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనవి కూడా! అధికారికంగా ఎన్నికల వ్యయంపై ఈసీ పరిమితులు విధించినప్పటికీ, పార్టీల ప్రచారం సహా, ఎన్నికల తతంగం మొత్తం ఖర్చు రూ.1.2 లక్షల కోట్లు దాటుతుందని అంచనా! భారతదేశంలో 1962 నుంచి 2024 నాటికి ఓటర్ల సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది. గత లోక్‌సభ ఎన్నికల్లో 30 కోట్ల మంది ఓటర్లలో పట్టణ ప్రాంతాలకు చెందిన వారు, యువ ఓటర్లు, వలస వచ్చినవారు ఉన్నారని గణాంకాలను ఉటంకిస్తూ, ఎన్నికల కమిషన్ పేర్కొంది, "గుజరాత్ వంటి ప్రధాన నగరాలలో 2017 ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతంలో క్షీణతను నమోదు చేయడమే కాకుండా 2022 లో రాష్ట్ర సగటు కంటే చాలా తక్కువ ఓటింగ్‌ను నమోదు చేశాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానంగా పట్టణాల్లోనే అత్యల్ప ఓటింగ్ శాతం నమోదైంది. ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన అన్ని నియోజకవర్గాలు దాదాపు సంబంధిత రాష్ట్రాల రాజధాని జిల్లాలు లేదా ఇతర పట్టణ కేంద్రాలలో భాగంగా ఉన్నాయి. 1962 సాధారణ ఎన్నికల్లో 21.64 కోట్ల మంది ఓటర్లలో 55.42 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడు ఎన్నికల ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం మొదటిసారిగా 50 శాతం నమోదైంది. 2009 నాటికి, మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 71.70 కోట్లకు పెరిగింది, అయితే పోలింగ్ బూత్‌లలో 58.21 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది, ఇది 1962 కంటే శాతం పరంగా స్వల్ప పెరుగుదల. 2014 సార్వత్రిక ఎన్నికల్లో 83.40 కోట్ల మంది నమోదైన ఓటర్లలో 66.44 శాతానికి పెరిగింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 91.20 కోట్ల మంది ఓటర్లు నమోదయ్యారు 67.40 శాతం మంది తమ ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌ల వరకూ వచ్చారు. 'ప్రజాస్వామ్యంలో ఓటు మనకు ఒక గౌరవం, మన హక్కులను కల్పించింది., అది కాపాడే బాధ్యత మనది అలాంటప్పుడు ప్రతి ఒక్కరం ఓటు వేయాలి. అయిదేళ్లు పాలించే ప్రజాప్రతినిధిని ఎన్నుకోవాలన్న రాజ్యాంగం బతికి ఉండాలంటే, ఓటు వేయడం అవసరం అనే భావన ఉండాలి. అధికార పార్టీ, ప్రతిపక్షం రెండింటికీ సమ ప్రాతినిధ్యం ఉన్నప్పుడే ఎడ్లబండి వలే ప్రజాస్వామ్యం రాజ్యాంగ పర్యవేక్షణలో ఉంటుంది.

# రాత్రిపూట అన్నం తింటున్నారా......?



మనం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నో రకాల ఆహార పదార్థాలు,పానీయాలు, పండ్లు తీసుకుంటూ ఉంటాము. ఇవన్నీ ఎన్ని తిన్నా కూడా కనీసం ఒక్క పూట అయినా సరే అన్నం తినందే ఆరోజు తిన్నట్టు అనిపించదు.అన్నం లేదంటే ముద్ద గోబీ రైస్, ఫ్రైడ్ రైస్ లాంటివి ఇలా ఏదో రూపంలో మనం అన్నాన్ని తీసుకుంటూ ఉంటాం.. ఆహారంలో భాగంగా అన్నం తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ అన్నాన్ని అధికంగా తినడం వల్ల, మరీ ముఖ్యంగా రాత్రి పూట అన్నం తినడం వల్ల, అనేక ఇబ్బందులు కలుగుతాయట. రాత్రి పూట అన్నం తినడం వల్ల జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం ఉంది. అన్నంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఆ ఆహారాన్ని రాత్రిపూట తీసుకోవడంతో ఊబకాయం సమస్య పెరుగుతుంది. రాత్రి పూట మనం తీసుకున్న ఆహారం జీర్ణం కాక కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. అంతేకాదు ఆస్తమాతో బాధపడే వారు రాత్రి పూట అన్నం తినడం వల్ల, వారు మరింత ఆస్తమా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. అదేవిధంగా రాత్రి పూట అన్నం తినడం వల్ల డయాబెటిస్ పెరిగే అవకాశం ఉంటుంది. రాత్రి పూట అన్నం తినే వారిలో రక్తంలో చక్కెర స్థాయిలు చాలా ఎక్కువగా ఉంటాయి. మధుమేహ బాధితులుగా మారకూడదు అనుకుంటే, లేదా మధుమేహం నియంత్రించాలి అనుకుంటే రాత్రిపూట అది తినకూడదు. రాత్రి ఆలస్యంగా అన్నం తిన్నా అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి అన్నం తిన్న తర్వాత వెంటనే నిద్రపోతే శ్వాసకోస వ్యవస్థ పై పడుతుంది. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుతుంది. రాత్రి పూట అన్నం తినడం వల్ల సోమరితనం, బద్ధకం పెరుగుతుంది. ఇది మన దినచర్య పై కూడా ప్రభావాన్ని చూపిస్తుంది. రాత్రిపూట అన్నం తినడం వల్ల కార్బోహైడ్రేట్లు పెరుగుతాయి. శరీరంలో అదనంగా కార్బోహైడ్రేట్లు పెరగడం వల్ల, కొవ్వు పేరుకుపోవడం వల్ల ఎముకలు బలహీనంగా మారతాయి. అందుకే బరువు తగ్గాలి అనుకున్నా, డయాబెటిస్ నియంత్రణలో ఉండాలి అనుకున్నా రాత్రి పూట అన్నం తినడం మంచిది కాదు.. ఆహారంలో భాగంగా అన్నం తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ అన్నాన్ని అధికంగా తినడం వల్ల, మరీ ముఖ్యంగా రాత్రి పూట అన్నం తినడం వల్ల, అనేక ఇబ్బందులు కలుగుతాయట. రాత్రి పూట అన్నం తినడం వల్ల జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం ఉంది.

## నెయ్యి అరటిపండు కలిపి తింటే!



నెయ్యి,అరటిపండు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ రెండింటిని కొంచెం పంచామృతంలో వినియోగిస్తూ ఉంటారు. చాలామంది ఈ రెండింటిని తినడానికి ఎక్కువగా ఆసక్తిని చూపిస్తూ ఉంటారు.రెండింటిలోనూ శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. అరటిపండులో విటమిన్ సి, బి-6, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.అరటిపండు తినడం వల్ల శరీరానికి తగినంత ప్రొటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు అందుతాయి, శారీరక బలహీనతలను కూడా దూరం చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి నెయ్యి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని ఉపయోగించడం వల్ల వైరస్, ఫ్లూ, దగ్గు, జలుబు వంటి వాటి నుంచి రక్షణ లభిస్తుంది. అరటిపండు, నెయ్యి కలిపి తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.


## సబ్జా గింజలే కదా అని లైట్ తీసుకుంటున్నారా...

సబ్జా గింజల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. వీటిని నానబెట్టి తీసుకోవడం వల్ల మరిన్ని ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి.సబ్జా గింజల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో విటమిన్ ఎ, ఇ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఇవి తరచూ మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల జీవక్రియలను మెరుగుపరుస్తాయి. బరువును కంట్రోల్ లో ఉంచుతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. వీటిలోని ఫైబర్ కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఇవి మాత్రమే కాకుండా సబ్జా గింజల వల్ల ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. అయితే కొన్ని ప్రతికూల గుణాలను కూడా ఇవి కలిగివుంటాయి. షుగరు వ్యాధి ఉన్నవారు పొరపాటున కూడా సబ్జా గింజలు తినకూడదు. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడానికి మందులు వాడుతుంటారు. సబ్జా గింజలు ఈ మందులకు ప్రతిస్పందించే గుణాలను కలిగివుండటంవల్ల శరీరానికి హాని జరుగుతుంది. సబ్జాగింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి రక్తాన్ని పలుచగా చేయడంవల్ల రక్తం గడ్డకట్టే ప్రక్రియ నెమ్మదిస్తుంది. సబ్జా గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజుకు 4 నుంచి 5 సార్లు తీసుకుంటే అజీర్ణ సమస్యలు ఏర్పడతాయి. వీటిల్లో పీచుఎక్కువగా ఉండి త్వరగా జీర్ణం కావు. ఇటువంటి పరిస్థితుల్లో జీర్ణవ్యవస్థ గందరగోళంగా మారుతుంది. శరీరాన్ని వేడి నుంచి రక్షించడంలో వీటిది కీలకపాత్ర. అంతేకాదు.. మెరుగైన ఆరోగ్యాన్నిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. డీహైడ్రేషన్, శ్వాసకోశ వ్యాధులు, మలబద్ధకం లాంటివాటికి సబ్జా గింజలు మంచి ఔషధంగా పనిచేస్తాయి. కొబ్బరి నూనెలో సబ్జా గింజల పిండిని కలిపి రాయడంవల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి



వ్యాధులను నయం చేస్తుంది. సబ్జా గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడంవల్ల కొత్త చర్మ కణాలకు అవసరమైన కొల్లాజెన్ స్రవిస్తుంది. సబ్జా గింజల్లో ఉండే యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు కండరాల సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కండరాలకు విశ్రాంతినిస్తాయి.

## యాలకుల అద్భుతమైన ప్రయోజనాలు..



మన వంటింట్లో దొరికే మసాలా దినుసులలో యాలకులు కూడా ఒకటి. భారతదేశంతో పాటు ఇతర దేశాల్లో కూడా ఈ యాలకులను విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. ఈ యాలకులని ఎన్నో రకాల వంటల్లో ఉపయోగిస్తూ ఉంటారు. ఇవి కేవలం రుచి పరంగానే మాత్రమే కాకుండా వాసన పరంగా కూడా ఎంతో అద్భుతంగా ఉంటాయి. యాలకులను తరచుగా వినియోగించడం వల్ల ఎన్నో రకాల సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇందులో విటమిన్స్ తో పాటు ఫైబర్, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం లాంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి.నోటి దుర్వాసన లాంటి సాధారణ సమస్యలతో పాటు గుండె పోటు లాంటి అసాధారణ సమస్యలను నివారించడంలో యాలకులు కీలకపాత్ర వహిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు ప్రతిరోజు రాత్రి ఒక యాలకులు తిని ఒక గ్లాసు వేడి నీరు తాగడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రతలు పెంచుతుంది. కేవలం ఇది మాత్రమే కాకుండా యాలకుల వల్ల ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలు కూడా ఉన్నాయి. జీర్ణవ్యవస్థను మెరుగు పరచడమే కాకుండా క్యాన్సర్ లాంటి వ్యాధుల్ని కూడా అడ్డుకుంటాయి. డిప్రెషన్ నుంచి బయట పడాలంటే యాలకుల టీకానీ, పాలుకానీ తాగితే సరిపోతుంది. అలాగే ఇవి సంతాన సాఫల్యతను పెంచుతాయి. వీటిలో సినియోల్ అనే కాంపౌండ్ పురుషుల్లో నరాల పటిష్టతకు ఉపయోగపడుతుంది. ప్రతి రోజు చిటికెడు యాలకుల పొడి వాడినా కూడా సంతానం కలుగుతుంది.

## జిలేబి ప్రయోజనాలు



మామూలుగా జిలేబి పేరు వినగానే చాలామందికి నోట్లో నీరు ఊరుతూ ఉంటాయి. ముఖ్యంగా మనకు తిరునాళ్ల సమయంలో ఎక్కువగా ఈ జిలేబి లనే మనకు అమ్ముతూ ఉంటారు. ఇవి మనకు రకరకాల కలర్ లలో లభిస్తూ ఉంటాయి.చూడడానికి చాలా టెంప్టింగ్ గా అలాగే చాలా తీపిగా ఉండే ఈ జిలేబి తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. మరి జిలేబి వల్ల ఎలాంటి కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మనిషికి వాతంద్వారా మైగ్రేన్, తలనొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. జిలేబీ, రబ్రీ కలిపి తినడం వల్ల శరీరంలో ఉండే కఫం పోతుంది. ఈ నియంత్రణతో శరీరంలో ఉండే వాత దోషాన్ని సులువుగా భారతీయులకు ఆహారం, పానీయాలు అంటే ఎంతో ఇష్టమని తేలింది. దేశ ప్రజలు ముఖ్యంగా జిలేబీ తినడానికి ఇష్టపడతారు. మన జాతీయ తీపిగా జిలేబీని పరిగణిస్తారు. జలేబీ, రబ్డీ కలయిక అనేక ఖరీదైన తీపి పదార్థాల రుచిని కలిగి ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జిలేబీ-రబ్డీ తినమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మైగ్రేన్ తలనొప్పిని పోగొట్టడంలో ఇది చాలా ప్రభావాన్ని చూపిస్తున్నట్లు తేలింది. శరీరంలో వాత దోషం తొలగిన వెంటనే మైగ్రేన్ వంటి వ్యాధులు దూరమవుతాయి. మన శరీరంలో వాత దోషం వల్ల అనేక నాడీ సంబంధిత రుగ్మతలు తలెత్తుతాయి. దీనివల్లే నాడీ వ్యవస్థలో అసౌకర్యం కలుగుతుంది. జిలేబీని తీసుకోవడంద్వారా బెల్ పాల్సీ, హైటెన్షన్, అల్జీమర్స్, స్ట్రోక్ వంటి వ్యాధుల నుండి బయట పడటానికి అవకాశం ఉంటుంది. రెండు మూడు వారాల పాటు సూర్యోదయానికి ముందు రబ్రీ-జలేబీని నిరంతరం తినడం వల్ల శరీరంలోని వాత దోషం నుండి బయటపడవచ్చు. పాలు, జిలేబీ కలిపి తీసుకోవడంవల్ల శృంగార సామర్థ్యం పెరుగుతుంది. కరుకుదనం, దురదను నివారిస్తుంది. పాలల్లో నానబెట్టిన జిలేబీవల్ల ఆస్తమా, జలుబు లాంటి శ్వాసకోశ వ్యాధులు నయమవుతాయి. బరువు పెరగాలనుకునేవారు ఉదయం గ్లాసు పాలలో నెయ్యితో చేసిన జిలేబీని తీసుకుంటే సులువుగా బరువు పెరుగుతారు. వేడి వేడి పాలల్లో జిలేబీని నానబెట్టి తినడంవల్ల జల్లు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. జిలేబీలోని తీపి ఆందోళన, ఒత్తిడిని దూరం చేస్తుంది.

## రొమ్ము క్యాన్సర్ని తగ్గించే కాలిఫ్లవర్..!



మనకు దొరికేటువంటి ఎన్నో కాయగూరలలో ఎన్నో రకాల పోషకాలు సైతం ఉంటాయి.. అయితే ఇందులో కొంతమంది కొన్నిటిని తినడానికి ఇష్టపడతారు. మరికొన్నిటిని ఇష్టపడరు..కాలీఫ్లవర్ అనేది తినడానికి చాలా మంది పెద్దగా ఇష్టపడుతూ ఉండరు.. దీనిని తినక పోవడానికి ముఖ్య కారణం రుచి వాసనా అని కూడా చెప్పవచ్చు. అయితే కాలీఫ్లవర్ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నవి.. వాటి గురించి చూద్దాం.కాలిఫ్లవర్ లో ఉండేటువంటి పోషకాలు సైతం క్యాన్సర్ కణాలను పెరగకుండా సహాయపడతాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ వంటి ప్రమాదాన్ని తగ్గించడానికి ఇవి ఎక్కువగా ఉపయోగపడతాయి. కాలీఫ్లవర్ తినడం వల్ల ఎక్కువగా కడుపునొప్పి వస్తుందని అనుకుంటూ ఉంటారు. అయితే ఇది జీర్ణక్రియను సైతం మెరుగుపరచడంలో చాలా ఉపయోగపడుతుంది ఇది శరీరం నుంచి ఏవైనా హానికరమైన పదార్థాలను సైతం బయటికి త్రోల్లడానికి కూడా సహాయపడుతుంది.ఎముకలను బలంగా ఉండేందుకు కావలసినటువంటి క్యాల్షియం కాలిఫ్లవర్లలో చాలా ఎక్కువగానే ఉంటుంది ఇది ఎముకల దృఢత్వంగా ఉండడానికి కూడా సహాయపడుతుందట.కాలీఫ్లవర్ లో విటమిన్-C అనేది చాలా పుష్కలంగా ఉంటుంది ఇది రోగ నిరోధక శక్తిని సైతం పెంచడానికి సహాయపడుతుంది. దీనివల్ల అనారోగ్య సమస్యల నుంచి కూడా మనం కాపాడుకోవచ్చు.

## రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ అవ్వాలంటే వేపాకుతో ఇలా చేయాల్సిందే...?





ప్రస్తుత రోజుల్లో ఎక్కువ శాతం మందిని వేధిస్తున్న సమస్య మధుమేహం. చిన్న పెద్ద అనే వయసు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ మధుమేహ సమస్యతో బాధపడుతున్నారు ఇదిలా ఉంటే చాలామంది డయాబెటిస్ బారిన పడిన తర్వాత షుగర్ కంట్రోల్ కావడం లేదని తెగ బాధ పడుతూ ఉంటారు.ఇక అలాంటి వారు షుగర్ కంట్రోల్ కావాలంటే ప్రతిరోజు వ్యాయామం చేయడంతో పాటు, ఆహారపు అలవాట్లను, నిద్ర అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాదు ఆయుర్వేదంలో షుగర్ ను కంట్రోల్ చేయడానికి వేప ఎంతో బాగా ఉపయోగపడుతుందట. ప్రతిరోజు వేపాకులను నమిలి తిన్నా, వేప కషాయం చేసుకుని తాగినా మంచి ఫలితాలు ఉంటాయట. వేప యాంటీ సెప్టిక్ గా పనిచేస్తుంది. దానిలో అనేక వ్యాధులను తరిమికొట్టే గొప్ప లక్షణం ఉంటుంది. వేప చెట్టులోని ప్రతి భాగం ఔషధ యుక్తమే. వేప డయాబెటిస్ ను పూర్తిగా నయం చేయలేక పోవచ్చు కానీ వ్యాధి తీవ్రత ను మాత్రం తగ్గించగలదు.



దాంతో అది రాజాసాబ్ సినిమాకు సంబంధించిన స్టిల్ అని, మారుతి లీక్ పై సీరియస్ అయ్యాడు అంటూ మీడియా వర్గాల్లో ప్రచారం జరిగింది. సలార్ సినిమాతో సెన్షేషనల్ సక్సెస్ ను దక్కించుకున్న ప్రభాస్ ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి తో పాటు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమాలు కూడా ప్రభాస్ అభిమానుల్లో విపరీతమైన అంచనాలు, ఆసక్తి పెంచాయి.

# రాజాసాబ్ లీక్..

ఇటీవల ప్రభాస్ యాక్షన్ మూడ్ లో ఉన్న ఒక స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాంతో అది రాజాసాబ్ సినిమాకు సంబంధించిన స్టిల్ అని, మారుతి లీక్ పై సీరియస్ అయ్యాడు అంటూ మీడియా వర్గాల్లో ప్రచారం జరిగింది. అయితే రాజా సాబ్ లీక్ విషయమై మారుతి సన్నిహితుడు ఎస్కేఎన్ స్పందించాడు. ఎస్కేఎన్ మాట్లాడుతూ.. అందరు అనుకుంటున్నట్లుగా అది రాజా సాబ్ లోనిది కాదు. రాజాసాబ్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన పిక్ ఏది కూడా లీక్ అవ్వలేదు. ఫ్యాన్స్ అనవరస ప్రచారం మరియు పుకార్లను నమ్మవద్దు అంటూ ఆయన పేర్కొన్నాడు. రాజాసాబ్ సినిమాలో ముగ్గురు ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా ను 300 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమా ను ఇదే ఏడాదిలో విడుదల చేస్తారా లేదంటే వచ్చే ఏడాదిలో విడుదల చేస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# మేనల్లుళ్ల గురించి దిగులు..!





ఇద్దరు మెగా హీరోలు ఇలా కెరీర్‌లో అనుకోని రిస్క్‌లో పడటం మెగా ఫ్యాన్స్‌ని ఇబ్బంది పెడుతుంది. అయితే ఇద్దరు అల్లుళ్ల విషయంలో చిరంజీవి కూడా దిగులు చెందుతున్నారని తెలుస్తుంది. మెగా ఫ్యామిలీ నుంచి ఏ హీరో వచ్చినా కూడా ఫ్యాన్స్ వాళ్లని కూడా అక్కున చేర్చుకుంటారు. మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ పిల్లా నువ్వు లేని జీవితంతో హిట్ అందుకుని మెగా ఛరిష్మాతో కెరీర్ కొనసాగి స్తున్నాడు. మరోపక్క వైష్ణవ్ తేజ్ కూడా ఉప్పెనతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి ఫస్ట్ సినిమాతోనే 100 కోట్ల క్లబ్‌లో చేరాడు. మేనల్లుళ్ల గురించి ఇక ఆలోచించాల్సిన పని లేదని చిరంజీవి అనుకున్నారు. కానీ టైం ఎప్పుడు ఒకేలా ఉండదు కదా అందుకే యాక్సిడెంట్ తర్వాత సాయి తేజ్‌లో ఏదో మిస్సింగ్ అనే ఆలోచన ఫ్యాన్స్‌లో ఉంది. యాక్సిడెంట్ ముందు వరకు సాయి ధరం తేజ్ దూకుడు చూపించాడు. ఆఫ్టర్ యాక్సిడెంట్ అతనిలో ఆ స్పార్క్ లేదు. విరూపాక్షతో సూపర్ హిట్ అందుకున్న తేజ్ బ్రో తో జస్ట్ ఓకే అనిపించుకున్నాడు. అయితే ఆ తర్వాత సినిమా ఒకటి మొదలై ఆగిపోయిందని తెలుస్తుంది. తేజ్ సినిమా ఆగిపోవడం ఏంటని మెగా ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. మరోపక్క వైష్ణవ్ తేజ్ కెరీర్ పరిస్థితి కూడా ఏమి బాగాలేదు. ఉప్పెన హిట్ పడిన వైష్ణవ్ తేజ్ ఆ తర్వాత 3 సినిమాలు చేస్తే మూడు కూడా నిరాశ పరిచాయి. నెక్స్ట్ వైష్ణవ్ తేజ్ సినిమా ఏంటన్నది కూడా తెలియట్లేదు. ఇద్దరు మెగా హీరోలు ఇలా కెరీర్ లో అనుకోని రిస్క్‌లో పడటం మెగా ఫ్యాన్స్‌ని ఇబ్బంది పెడుతుంది. అయితే ఇద్దరు అల్లుళ్ల విషయంలో చిరంజీవి కూడా దిగులు చెందుతున్నారని తెలుస్తుంది. తన సినిమాలతో చిరు సూపర్ బిజీగా ఉండగా మరోపక్క మేనల్లుళ్ల కెరీర్ గురించి చిరు కాస్త డిస్టర్బ్ అవుతున్నారట. అప్పటికీ సాయి తేజ్ కి పవన్ కళ్యాణ్ సాయం చేయాలని ప్రయత్నించినా ఆ సినిమా వల్ల పెద్దగా ఇంపాక్ట్ క్రియేట్ అవ్వలేదు. సాయి ధరం తేజ్‌తో కూడా చిరు బ్రో డాడీ సినిమా రీమేక్ అనుకున్నారు కానీ తనకు రీమేక్‌లు ఇచ్చిన షాక్‌ల వల్ల చిరు ఇక మీదట వాటి జోలికి వెళ్లకూడదు అనుకున్నాడు. ఎలాగైనా సరే మళ్లీ అల్లుళ్ల కెరీర్ ట్రాక్ మీదకు తెచ్చేలా చిరు ప్రయత్నాలు చేస్తున్నారట.

# గురూజీ డబుల్ ధమాకా..?



గుంటూరు కారం తర్వాత త్రివిక్రమ్ చేయబోయే సినిమాల మీద మీడియాలో రకరకాల డిస్కషన్స్ జరుగుతున్నాయి. గుంటూరు కారం తర్వాత త్రివిక్రమ్ చేయబోయే సినిమాల మీద మీడియాలో రకరకాల డిస్కషన్స్ జరుగుతున్నాయి. అసలైతే అల్లు అర్జున్ తో త్రివిక్రమ్ సినిమా అనౌన్స్ చేశారు. కానీ బన్నీ పుష్ప 2 తర్వాత అట్లీ డైరెక్షన్ లో సినిమాకు ఆసక్తి చూపిస్తున్నారట. ఆలోగా సందీప్ వంగ సినిమా కూడా లైన్ లో ఉంది. అయితే అల్లు అర్జున్ బిజీ కాబట్టి మెగా పవర్ స్టార్ రాం చరణ్ తో గురూజీ సినిమా లైన్ చేస్తున్నట్టు టాక్. త్రివిక్రమ్ డైరెక్షన్ లో ఇప్పటివరకు చరణ్ సినిమా చేయలేదు. ఈ కాంబినేషన్ మెగా ఫ్యాన్స్ కే కాదు ఆడియన్స్ కి కూడా మంచి ట్రీట్ అందిస్తుంది. చరణ్ ప్రస్తుతం కమిటైన సినిమాలు పూర్తి కాగానే ఈ సినిమా ఉంటుందని టాక్. చరణ్ తో సినిమా ఓకే చేసుకుని మరోపక్క యువ హీరోతో సినిమా కూడా ప్లాన్ చేస్తున్నాడట త్రివిక్రమ్. ముందు యంగ్ హీరో సినిమా షూటింగ్ స్టార్ట్ చేసి అది కొంత పూర్తి చేసి మళ్లీ చరణ్ సినిమా ప్రీ ప్రొడక్షన్ చూస్తారని తెలుస్తుంది. సో త్రివిక్రం ఒకేసారి రెండు సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఒకటి చరణ్ తో ఉంటుందని తెలుస్తుండగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో చాన్స్ అందుకున్న ఆ యువ హీరో ఎవరన్నది మాత్రం తెలియట్లేదు. నాని, రామ్ ఇద్దరి పేర్లు బాగా వినిపిస్తున్నాయి. వాళ్లిద్దరిలో ఎవరు డేట్స్ ముందు ఇస్తే వారితో సినిమా చేయడానికి త్రివిక్రమ్ రెడీ అవుతున్నాడు. గుంటూరు కారం సినిమా విషయంలో త్రివిక్రమ్ మార్క్ కనిపించలేదని టాక్ బాగా వచ్చింది. అయితే మహేష్ చరిష్మాతో సినిమా వసూళ్లు గట్టిగా రాబట్టింది కానీ త్రివిక్రమ్ స్టైల్ లో సినిమా లేదన్న మాట వాస్తవమే. మరి నెక్స్ట్ రాబోయే సినిమాల్లో అయినా ఈ మాట రాకుండా చేసుకుంటే బెటర్ అని చెప్పొచ్చు. త్రివిక్రమ్ రెండు సినిమాల ప్లానింగ్ బాగానే ఉన్నా ముందు ఏ సినిమా అనౌన్స్ చేస్తారు.

. ఎప్పుడు మొదలు పెడతారు లాంటి విషయాలు ఆడియన్స్ ని ఎగ్జైట్ అయ్యేలా చేస్తున్నాయి. తెలుగు స్టార్ హీరోలంతా కూడా ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు.

# ఇలా రిలీజ్.. అలా వైరల్..

నందనందనా అంటూ ఫ్యామిలీ స్టార్ నుంచి వచ్చిన ఈ పాట ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. మళ్లీ అందరికీ ఓ సారిగా గీతా గోవిందం మ్యాజిక్ రిపీట్ కానుందా? అనే అనుమానం కలిగేలా ఉంది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ పనుల్లో ఉన్నాడు. ఈ చిత్రాన్ని త్వరగా ఫినిష్ చేయాలనే ప్లాన్‌లో ఉన్నాడు. పరుశురామ్ విజయ్ దేవరకొండ కాంబోలో వచ్చిన గీత గోవిందం రికార్డులను బద్దలు కొట్టేలా ఈ ఫ్యామిలీ స్టార్ ఉండేట్టుగా కనిపిస్తోంది. గీత గోవిందం మ్యాజిక్ రిపీట్ అయ్యేలానే కనిపిస్తోంది. గోపీసుందర్ సంగీతం, అనంత శ్రీరామ్ సాహిత్యం, సిధ్ శ్రీరామ్ గాత్రం ఇలా గీత గోవిందం పాటలను ఎంతగా ఫేమస్ చేసిందో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు ఫ్యామిలీ స్టార్ కోసం కూడా పరుశురామ్ గోపీసుందర్‌లు మంచి మ్యూజిక్‌ను ఫిక్స్ చేసినట్టుగా కనిపిస్తోంది. తాజాగా నందనందన అంటూ విడుదల చేసిన లిరికల్ వీడియో క్షణాల్లో వైరల్ కాసాగింది.



ఈ లిరికల్ వీడియోలోని స్టిల్స్, డ్యాన్స్ మూమెంట్స్ అన్నీ కూడా ఇట్టే వైరల్ అయ్యాయి. అసలే విజయ్ దేవరకొండకు నెట్టింట్లో ఫుల్ క్రేజ్ ఉంటుంది. అతగాడేం చేసినా కూడా ఇట్టే వైరల్ అవుతుంటుంది. ఐరనే వంచాలా ఏంటి? అనే డైలాగ్ ఎన్ని రకాలుగా ట్రెండ్ అయిందో చెప్పాల్సిన పని లేదు. ఎంతగా ట్రోలింగ్ జరిగిందో అందరికీ తెలుసు. ఆ ట్రోలింగ్‌ను సైతం పాజిటివ్‌గా మార్చేసుకున్నాడు విజయ్. ఐరనే వంచాలా ఏంటి? అనేది ఇప్పుడు ఒక బ్రాండ్ డైలాగ్‌గా మారింది. ఇక ఇప్పుడు నందనందనా అంటూ సాగిన ఈ పాటలో విజయ్ వేసిన స్టెప్పుల మీద ఫన్నీ మీమ్స్, ట్రోల్స్ వస్తున్నాయి. అలా పాట వచ్చిందో లేదో ఇలా వెంటనే ట్రోలర్లు, మీమర్లు రకరకాలుగా ఎడిట్ చేసి పారేస్తున్నారు. కొందరేమో అది షాంపు యాడ్‌లా ఎడిట్ చేశారు. ఇంకొందరు ఆ డ్యాన్స్ మూమెంట్స్‌కు వేరే మ్యూజిక్ యాడ్ చేసి ట్రోల్స్ చేస్తున్నారు. ఏది ఏమైనా కూడా విజయ్ దేవరకొండ మాత్రం ఇప్పుడు నెట్టింట్లో ఫుల్ ట్రెండ్ అవుతున్నాడు. కేవలం ఇలా ఒక్క పాటకే సోషల్ మీడియా ఊగిపోతోంది. ఎక్కడ చూసినా నందనందనా అనే పాటకు సంబంధించిన క్లిప్పే కనిపిస్తున్నాయి.

# ఆ సినిమా నాకూ నచ్చలేదు



యంగ్ హీరో సందీప్ కిషన్ గత చిత్రం మైఖేల్ బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచింది. తెలుగు తో పాటు తమిళంలో కచ్చితంగా హిట్ అవుతుందని భావించారు. యంగ్ హీరో సందీప్ కిషన్ గత చిత్రం మైఖేల్ బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచింది. తెలుగు తో పాటు తమిళంలో కచ్చితంగా హిట్ అవుతుందని భావించారు. కానీ అక్కడ ఇక్కడ కూడా సినిమా ఫ్లాప్ అయ్యింది. సందీప్ కెరీర్ లో అత్యంత భారీ ఫ్లాప్ మూవీగా మైఖేల్ నిలిచింది. ఇక సందీప్ త్వరలో ఊరు పేరు భైరవకోన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇప్పటికే ఆ సినిమాకు పాజిటివ్ బజ్ క్రియేట్ చేయడంలో యూనిట్ సభ్యులు సఫలం అయ్యారు. అంతే కాకుండా సినిమాలోని ఒక పాట హిట్ అవ్వడంతో సినిమా గురించి జనాల్లో చర్చ జరుగుతోంది. ఊరు పేరు భైరవకోన ప్రమోషన్ లో భాగంగా మాట్లాడుతూ తన గత చిత్రం మైఖేల్ పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. సందీప్ కిషన్ మాట్లాడుతూ... మైఖేల్ థియేటర్లలో సరిగ్గా ఆడలేదు. కమర్షియల్ విషయాలు పక్కన పెడితే సినిమా ఫైనల్ వర్షన్ నాకు కూడా నచ్చలేదు. సినిమా విడుదలకు కొన్ని రోజుల ముందు నిర్మాతల్లో ఒకరు సినిమా బాగాలేదు అన్నారు. అప్పుడు నేను ఏం చేయలేక పోయాను. సినిమా విడుదలకు ముందు రోజు నేను థియేటర్‌లో చూశాను. అప్పుడే నాకు అర్థం అయ్యింది. కానీ ఎడిటింగ్ విషయంలో తప్పు జరిగిందనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. సినిమాలోని మొదట కొన్ని సన్నివేశాల చిత్రీకరణ తర్వాత చూస్తే కచ్చితంగా మంచి సినిమా అవుతుంది అనిపించింది. కానీ తీరా సినిమా ఫైనల్ వర్షన్ లో మాత్రం సినిమా నిరాశ పరిచింది అంటూ నిర్మొహమాటంగా కిషన్ పేర్కొన్నాడు.

# మాస్ భాస్కర్ అనుపించుకుంటావా రాజా?



అందుకే ఇటీవలే యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డతో ప్రకటించిన కొత్త ప్రాజెక్ట్ పక్కా మాస్ ఎంటర్ టైనర్ లా ఉందని తెలుస్తోంది. సినిమాలో తుపాకీల హడావుడి గట్టిగానే కనిపిస్తుంది. 'బొమ్మరిల్లు' భాస్కర్ అంటే తెలియని వారుండరు. తొలి సినిమాతోనే బొమ్మరిల్లు భాస్కర్ ఇంటి పేరుగా మారిపోయింది. అటుపై పరుగు.. ఆరేంజ్ ..మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి చిత్రాలతో తనలో క్లాసిక్ నెస్ ని మరోసారి చాటి చెప్పాడు. టాలీవుడ్ లో భాస్కర్ అంటే క్లాసిక్ చిత్రాల దర్శకుడిగా ఓ ముద్ర బలంగా పడిపోయింది. దాని నుంచి బయట పడేందుకే ఎనర్జిటిక్ స్టార్ రామ్ తో ఒంగోలు గిత్త ' లాంటి మాస్ అటెంప్ట్ చేసాడు. అనుష్క సడెన్ సర్ ప్రైజ్ ఏంటి ఇలా! కానీ భాస్కర్ కి ఆ సినిమా కలిసి రాలేదు. బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయంతో అతడికి క్లాస్ చిత్రాలే బెటర్ అని మరోసారి విమర్శకులతో అనిపించుకున్నాడు. కానీ భాస్కర్ మాత్రం ఇంకా మాస్ ఇమేజ్ నే కోరుకుంటున్నాడు. అందుకే ఇటీవలే యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డతో ప్రకటించిన కొత్త ప్రాజెక్ట్ పక్కా మాస్ ఎంటర్ టైనర్ లా ఉందని తెలుస్తోంది. సినిమాలో తుపాకీల హడావుడి గట్టిగానే కనిపిస్తుంది. ఇంతవరకూ ఇలాంటి జానర్ సినిమాని భాస్కర్ టచ్ చేయలేదు. తొలిసారి ఈజానర్ తో వస్తున్నాడు. వాస్తవానికి 'ఒంగోలు గిత్త' తర్వాత ఇదే జానర్ లో సినిమాలు చేయాలనుకున్నాడు. కానీ ఆ సినిమా వైఫల్యంతో మళ్లీ సేఫ్ జోన్ లోకి వెళ్లాడు. అప్పటికే అవకాశాలు తగ్గిన నేపథ్యంలో మాస్ సినిమా చేసి చేతులు కాల్చుకుంటే మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని భావించి తెలివిగా అప్పుడు స్కిప్ కొట్టాడు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' తర్వాత రెండేళ్లు గ్యాప్ ఇచ్చి మళ్లీ మాస్ అంశాన్ని టచ్ చేస్తున్నట్లు తెలు స్తోంది. బ్యాకెండ్ లో సపోర్ట్ కూడా బాగానే దొరికింది. బడ్జెట్ విషయంలో ఎలాంటి పరిమితులు లేని నిర్మాత దొరకడంతో భాస్కర్ స్వేచ్ఛగా సినిమా చేసుకోవచ్చు. ప్రస్తుతం భాస్కర్ ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో ఎలాగైనా తాను అనుకున్నది రీచ్ అవ్వాలని బలంగానే సంకల్పించినట్లు కనిపిస్తుంది. స్టోరీ రాయడానికి కూడా ఎక్కువగా సమయం తీసుకున్న సంగతి తెలిసిందే.

# నేను స్పీకర్స్ పగలకొట్టింది ఒక్కసారే





తమన్, అనిరుధ్, దేవి శ్రీ ప్రసాద్ వంటి మ్యూజిక్ డైరెక్టర్ల నుంచి పోటీ తట్టుకోలేక చాలామంది సీనియర్ సంగీత దర్శకులు ఫేడౌట్ అయిపోయారు. స్టార్ హీరోలతో పాటు.. ఎంతో మంది యువ హీరోలకు సైతం ఎన్నో హిట్లు ఇచ్చిన మణిశర్మ సైతం.. ఇటీవల తనకు అవకాశాలు ఇవ్వాలని కోరడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఎందుకంటే.. మూడు దశాబ్దాలుగా స్టార్ హీరోలంతా మణిశర్మ మ్యూజిక్ కోసం క్యూలో నిలబడ్డ సందర్భాలున్నాయి. అలాంటి సంగీత సంచలనమే తనకి అవకాశం కల్పించాలని కోరడం చాలామంది సంగీత ప్రియులకు బాధకలిగించింది. ఇప్పుడంటే మణిశర్మకి సరైన అవకాశాలు లేవు కానీ.. ఒకప్పుడు దేశంలోనే హయ్యెస్ట్ పెయిడ్ కీబోర్డ్ ప్లేయర్ అతను. స్టార్ హీరోలతో పాటు యంగ్ హీరోలు కూడా మణిశర్మ బాణీల కోసం వెయిట్ చేసిన సందర్భాలు ఉన్నాయి. తన మెలోడీ మాయాజాలంతో ఎన్నో స్వరరాగాలను అందించి మైమరపించిన మణిశర్మ.. 30 ఇయర్స్ సెలబ్రేషన్స్ 'సూపర్ సింగర్' పాటల కార్యక్రమంలో అట్టహాసంగా జరిగింది. రెగ్యులర్ ఫార్మేట్‌లో కాకుండా.. వారం వారం డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో 'సూపర్ సింగర్' వినోదాత్మకంగా సాగుతుంది. శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు స్టార్ మా ఛానల్‌లో ప్రసారం అవుతున్న 'సూపర్ సింగర్' కార్యక్రమం తాజా ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోలో మెలోడీ మాంత్రికుడు మణిశర్మ.. తన పాటలతోనే కాకుండా మాటలతోనూ మాయ చేశారు. మణిశర్మ గత 30 ఏళ్లుగా స్వరపరిచిన పాటల్లోని అద్భుతాలను మరోసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా.. ఆయనతో పనిచేసిన బాలకృష్ణ, పూరీ జగన్నాథ్, చంద్రబోస్, గుణశేఖర్ ఆయన గురించి అద్భుతంగా మాట్లాడారు. ఇక జడ్జ్‌గా ఉన్న అనంత శ్రీరామ్.. మణిశర్మని ఉద్దేశించి మాట్లాడుతూ.. 'మీకు పాట నచ్చకపోతే స్పీకర్‌లు పగలగొట్టిన సందర్భాలు ఉన్నాయి కదా' అని అడిగారు. దానికి గమ్మత్తైన ఆన్సర్ ఇచ్చాడు మణిశర్మ. 'ఆ తమన్ గాడు అబద్ధం చెప్పి ఉంటాడు.. ఒకసారి పగలకొట్టాలే' అని నవ్వేశారు మణిశర్మ. ఆ తరువాత రాహుల్ సిప్లిగంజ్‌పై వేసిన పంచ్ మామూలుగా లేదు. మాకోసం ఇక్కడ ఓ స్టెప్ వేయొచ్చు కదా సార్ అని సింగర్ మంగ్లీ, యాంకర్ శ్రీముఖిలు అడగడంతో.. 'నాకు ఆడించడం తప్పితే ఆడటం తెలియదమ్మా' అని అంటూనే స్టేజ్ మీదికి వచ్చి స్టెప్ వేసి అలరించారు మణిశర్మ. బాగా చెప్పావయ్యా అంటూ ఏఎన్నార్‌ని ఇమిటేట్ చేసి నవ్వించారు మణిశర్మ. చివర్లో.. ఇంతమంది గొప్ప ఆర్టిస్ట్‌లతో నేను పనిచేయడం నేను చాలా అదృష్టవంతుడ్ని' అంటూ ఎమోషనల్ అయ్యారు మణిశర్మ. మొత్తంగా.. లెజెండ్ మ్యూజిక్ డైరెక్టర్‌ని గుర్తించి.. ఇండస్ట్రీలో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మానించడం శుభపరిణామం. గత మూడు దశాబ్దాలుగా దాదాపు మూడు జనరేషన్ల స్టార్ హీరోలకు ఎన్నో సూపర్ హిట్లు ఇచ్చారు మణిశర్మ. సీనియర్ హీరోలతో పాటు.. యువ హీరోలకు సైతం మణిశర్మ మ్యూజికల్ హిట్స్ అందించారు. అలాంటి సంగీత సంచలనం మణిశర్మ.. ఇటీవల తనకి అవకాశాలు ఇవ్వాలని కోరారు. "మహేష్, పవన్ లాంటి స్టార్ హీరోలు.. అందరికీ ఛాన్స్‌లు ఇస్తే కొత్త కొత్త మ్యూజిక్‌లు వస్తాయి. తమన్‌కి ఒకటి.. దేవి శ్రీకి ఒకటి తనకి ఒకటి ఇచ్చినా.. లేదంటే వాళ్లకి రెండేసి ఇచ్చి.. తనకి ఒక్కో సినిమా ఇచ్చి అన్ని రకాల వెరైటీలు వస్తాయని అలాగని నేను వెళ్లి వాళ్లని అడగలేను" అంటూ తన బాధను వ్యక్తపరిచారు మణిశర్మ.



స్వీటీ అనుష్క మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టితో మళ్లీ టాలీవుడ్‌లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. స్వీటీ అనుష్క మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టితో మళ్లీ టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. కానీ అనుష్క రేంజ్ హిట్ కాదిది. ఆ సినిమా తర్వాత మరో తెలుగు సినిమాకు ఇంతవరకకూ సైన్ చేసింది లేదు. భాగమతి-2లో నటిస్తుందని ప్రచారం సాగుతుంది తప్ప అందులో వాస్తవం ఏంటి? అన్నది క్లారిటీ లేదు. అటు యూనిట్ గానీ...ఇటు అనుష్క గానీ అధికారికంగా స్పందించింది లేదు. ఇక మాలీవుడ్ లో మాత్రం కథనార్ సినిమాతో లాంచ్ అవుతుంది. అక్కడ ఎన్ని సినిమాలు చేస్తుంది అన్నది తెలియదుగానీ అక్కడే యాక్టివ్ గా కనిపిస్తుంది. ప్రస్తుతానికి అనుష్క జర్నీ అలా సాగుతుంది. అయితే తాజాగా అనుష్క చాలా గ్యాప్ తర్వాత జనాల మధ్యలో కనిపించింది. ఓ హోటల్ లో అమ్మడు కనిపించిన వీడియో ఒకటి వైరల్ అవు తుంది. అందులో అనుష్క చుడిదర్ డ్రెస్ లో ఉంది. మూతికి మాస్క్ కూడా ధరించింది. తనని ఎవరు గుర్తు పట్టకుండా కనిపిస్తుంది. అభిమానుల్నిచూసి కూడా

# సడెన్ సర్ ప్రైజ్ ఏంటి ఇలా!

పట్టించుకోకుండా వెళ్లిపోతుంది. దీంతో అమ్మడు ఏదో వ్యక్తిగత పనిమీదనా? ప్రయివేట్ ఈవెంట్ కోసమే హాజరైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే ఆ వీడియోలో యువి క్రియేషన్స్‌కు చెందిన ప్రమోద్ కూడా ఉన్నారు. యూవీ క్రియేషన్స్ అనుష్క బాండింగ్ గురించి చెప్పాల్సిన పనలేదు. అమ్మడికది సొంత బ్యానర్ లాంటిది. అనుష్క తాజా చిత్రాన్ని కూడా అదే బ్యానర్ లో ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అనుష్క ఇలా ప్రత్యక్షం అవ్వడం వెనుక సినిమా ప్లానింగ్ ఏదైనా జరుగుతుందా? లేక ఇంకేదైనా పనిమీద వచ్చిందా? అన్నది తెలియాలి. అనుష్క చాలా కాలం తర్వాత బయట కనిపించడంతో అభిమానులు ఉత్సాహంగా కనిపిస్తున్నారు. మిస్ శెట్టి..మిస్టర్ పోలిశెట్టి ప్రచార కార్యక్రమాల్లో కూడా అనుష్క పాల్గొనలేదు.

# రెమ్యూనరేషన్ విషయంలో గొడవ?..

హనుమాన్ సినిమా ఎలా మొదలైందో.. ఎలాంటి విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. సినిమా రిలీజ్ కాకముందు ఎలా ఉంది.. రిలీజ్ అయిన తరువాత జనాల్ని ఏ ట్రాన్స్‌లోకి తీసుకెళ్లిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎవ్వరూ ఊహించని విజయాన్ని నమోదు చేసింది. మహేష్ బాబు త్రివిక్రమ్ వంటి క్రేజీ కాంబోని కూడా తలదన్నేలా సినిమా హిట్ అవుతుందని ఎవ్వరూ అనుకుని ఉండరు. కానీ గుంటూరు కారం మూవీని మించి హనుమాన్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇక ఓవర్సీస్‌లో అయితే గుంటూరు కారం కంటే డబుల్ కలెక్షన్లతో హనుమాన్ దూసుకెళ్లింది. అలా హనుమాన్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటి వరకు మూడు వందల కోట్లకు పైగా వసూళ్లు వచ్చాయి. అయితే హనుమాన్ సినిమాకు ఈ రేంజ్‌లో కలెక్షన్లు వస్తాయని ఎవ్వరూ ఊహించి ఉండరు. ప్రశాంత్ వర్మ అయినా, నిరంజన్ రెడ్డి అయినా ఓ రెండు వందల కోట్లు వస్తాయని అనుకుని ఉంటారేమో. కానీ ఈ చిత్రం ఎవ్వరూ ఊహించని రికార్డులు క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు ఈ రెమ్యూనరేషన్స్ గురించి చర్చలు జరుగుతున్నాయి. తేజ సజ్జా ఈ సినిమా కోసం దాదాపు 75 చిత్రాలను రిజెక్ట్ చేశానని చెప్పుకొచ్చాడు.

# ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని అనుకుంటున్నారా...?

## జాగ్రత్తగా ఉండకపోతే పెట్టుబడులన్నీ రాత్రికి రాత్రి ఆవిరైపోతాయి!




తలపండిన ఆర్థిక మేధావులకూ అర్థం కాని బ్రహ్మపదార్థం ఇన్వెస్ట్‌మెంట్! అంచనాలకు అందని లాభాలు వస్తాయని ఆశించి పెట్టిన పెట్టుబడులన్నీ రాత్రికి రాత్రి ఆవిరైపోతాయి. బంధుగణం, మిత్రబృందం సలహాలు సరేసరి! వాళ్ల అనుభవాలకు అతిశయోక్తి అలంకారాలు జోడించి పెట్టుబడికి దారులు వేస్తారు. వారి విషయంలో గోరంత ఇన్వెస్ట్‌మెంట్‌కు కొండంత లాభం ఇచ్చిన రంగం.. మీ విషయంలో కొండంత పెట్టుబడిని రవ్వంత చేస్తుంది. ఫైనాన్షియల్ ఈక్వేషన్స్‌తో సంబంధం లేకుండా మీ పెట్టుబడి పదికాలాల్లో పదిలంగా పెరగాలంటే ఇలా చేయండి. పెట్టుబడి ప్రధాన ఉద్దేశం డబ్బును ఇబ్బడిముబ్బడిగా పెంచడం కాదు. అత్యవసరాల్లో అక్షయ'పాత్ర' పోషించాలి. భవిష్యత్తులో ఉన్నపళంగా ఎదిగేందుకు పెద్ద నిచ్చెన అవ్వాలి. అంతేకానీ, 'ఇన్వెస్ట్‌మెంట్ ఈజ్ సబ్జెక్ట్ టు టైమ్ రిస్క్..' అనిపించొద్దు. అర్థం కాలేదా..! ప్రభాకరం కథ చదివితే.. ఏది మంచి పెట్టుబడో ఇట్టే తెలిసిపోతుంది. ప్రభాకరానికి ఒక్కగానొక్క కూతురు. తన పెండ్లి కోసం నగర శివారులో ఎప్పుడో మూడు వందల గజాల స్థలం కూడా తీసుకున్నాడు. అనుకోకుండా మంచి సంబంధం దొరికింది. ముహూర్తమూ కుదిరింది. ఆ ఒక్క ప్లాట్ అమ్మితే వచ్చే డబ్బులతో కట్నకానుకలు, పెండ్లి ఖర్చులన్నీ వెళ్లిపోతాయని భావించాడు. మార్కెట్‌లో అమ్మకానికి పెట్టాడు. ఒకరిద్దరు ఇన్వెస్టర్లూ వచ్చారు. ఇంతలో ఎన్నికల కోడ్ కూసింది. తెల్లారేసరికి ప్రభాకరం ఇంటి నుంచి ప్రధాన రహదారికి వెళ్లే మార్గంలో రెండు చెక్‌పోస్టులు వెలిశాయి. ప్లాట్ ధరంతా వైట్‌లో చెల్లించడానికి కొనుగోలుదారులు సిద్ధంగా లేరు. బ్లాక్‌లో ఇచ్చిన డబ్బును ఇంటిదాకా తీసుకెళ్లే ధైర్యం ప్రభాకరానికీ లేదు. ముహూర్తం ముంచుకొచ్చే కొద్దీ ఆయనలో ఒత్తిడి పెరిగింది. అతని అత్యవసరం గుర్తించిన ఇన్వెస్టర్లు సగం ధరకు బేరాలు ఆడటం మొదలుపెట్టారు. ఒకవైపు పెండ్లి పనులు, మరోవైపు తనిఖీల ఒత్తిడి.. ప్లాట్ అమ్మకం అటకెక్కించి.. అందినచోటల్లా అప్పులు చేసి బరువుగా బాధ్యత తీర్చుకున్నాడు. ప్రభాకరానికి ఆ క్షణంలో అండగా నిలిచిన స్నేహితుడి పేరు విశాల్. ఇతను కూడా భూమ్మీద పెట్టుబడి పెట్టినవాడే! అలాగని ఉన్నదంతా దానిమీదే కుమ్మరించలేదు!! తెలివిగా బంగారం మీద పెట్టుబడి పెడుతూ పోయాడు. అధికారిక గోల్డ్ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసి నలభై తులాల వరకూ బంగారం కూడబెట్టగలిగాడు.

## బంగారం ధర ఎంత తగ్గిందో తెలుసా?



న్యూఢిల్లీ: దేశంలో బంగారం, వెండి ధరలు ఎగబాకుతున్నాయి. అయితే రోజురోజుకు పెరుగుతున్న గోల్డ్ ప్రస్తుతం స్వల్పంగా తగ్గింది. కానీ వెండి మాత్రం స్వల్పంగా పెరిగింది.మార్చి 26న దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ల తులం బంగారం ధర 61,240 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల తులం గోల్డ్ ధర 66,810 రూపాయల వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం తులం బంగారంపై స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. తాజాగా తులం బంగారంపై అతి స్వల్పంగా అంటే పది రూపాయలు మాత్రమే తగ్గింది. మంగళవారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.62,060 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.67,700. అదే ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.61,240 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,810 ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.61,390 ఉండగా, 24 క్యారెట్ల 66,960 ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.61,240 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.66,810 వద్ద ఉంది. ఇక కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.61,240 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,810 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.61,240 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.66,810 ఉంది. ఇక వెండి ధర విషయానికొస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గితే.. వెండి మాత్రం స్వల్పంగా పెరిగింది.

## ఎన్‌పీఎస్ ఖాతాదారులకు అలెర్ట్..
## ప్రిల్ 1 నుంచి అమల్లోకి నయా రూల్స్




వినియోగదారులు ఇకపై రెండు కారకాల ఆధార్ ప్రమాణీకరణను ద్వారా మాత్రమే లాగిన్ అవ్వగలరు. ఈ కొత్త లాగిన్ సిస్టమ్ ఏప్రిల్ 1, 2024 నుంచి ఎన్‌పీఎస్‌కు సంబంధించిన సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (సీఆర్‌ఏ) సిస్టమ్‌లోకి ప్రవేశించే పాస్‌వర్డ్ ఆధారిత వినియోగదారులందరికీ మెరుగైన భద్రతను తప్పనిసరి చేశారు. కొత్త సెక్యూరిటీ మెకానిజం ప్రకారం ఎన్‌పీఎస్ సబ్‌స్క్రైబర్‌లు ఆధార్ ఆధారిత గుర్తింపును అందించిన తర్వాత, వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేసిన తర్వాత మాత్రమే వారి ఖాతాలను యాక్సెస్ చేయగలరు. దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మోసం కేసుల పెరుగుదల ఆందోళన కలిగిస్తుంది. మోసాల నుంచి రక్షణకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్‌డీఏ) ఏప్రిల్ 1, 2024 నాటికి నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) ఖాతాల కోసం ప్రస్తుత లాగిన్ ప్రక్రియను మార్చాలని యోచిస్తోంది. తాజాగా పెన్షన్ రెగ్యులేషన్ అథారిటీ మరింత సురక్షితమైన లాగిన్‌లన ప్రకటించింది. వినియోగదారులు ఇకపై రెండు కారకాల ఆధార్ ప్రమాణీకరణను ద్వారా మాత్రమే లాగిన్ అవ్వగలరు. ఈ కొత్త లాగిన్ సిస్టమ్ ఏప్రిల్ 1, 2024 నుంచి ఎన్‌పీఎస్‌కు సంబంధించిన సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (సీఆర్‌ఏ) సిస్టమ్‌లోకి ప్రవేశించే పాస్‌వర్డ్ ఆధారిత వినియోగదారులందరికీ మెరుగైన భద్రతను తప్పనిసరి చేశారు. కొత్త సెక్యూరిటీ మెకానిజం ప్రకారం ఎన్‌పీఎస్ సబ్‌స్క్రైబర్‌లు ఆధార్ ఆధారిత గుర్తింపును అందించిన తర్వాత, వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేసిన తర్వాత మాత్రమే వారి ఖాతాలను యాక్సెస్ చేయగలరు. ఎన్‌పీఎస్ తాజా నిర్ణయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. రెండు-కారకాల ఆధార్ ప్రమాణీకరణ వ్యవస్థ వేలిముద్రకు సంబంధించిన ప్రామాణికతను ధ్రువీకరించడానికి అదనపు పరీక్షలను జోడిస్తుంది. అలాగే ఈ చర్యలు స్పూఫింగ్ ప్రయత్నాలను పరిమితం చేస్తుంది, ఆధార్ ప్రామాణీకరించబడిన లావాదేవీలను చాలా సురక్షితంగా, మరింత భద్రతగా చేస్తుంది. కొత్త సెక్యూరిటీ మెకానిజం ప్రకారం ఎన్‌పీఎస్ సబ్‌స్క్రైబర్‌లు ఆధార్ ఆధారిత గుర్తింపును అందించిన తర్వాత, వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేసిన తర్వాత మాత్రమే వారి ఖాతాలను యాక్సెస్ చేయగలరు. దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ మోసం కేసుల పెరుగుదల ఆందోళన కలిగిస్తుంది.


## అమెరికాకు అమూల్ తాజా పాలు

**న్యూఢిల్లీ :** తొలిసారిగా అమూల్ తాజా పాలు భారత్ వెలుపల, అమెరికా విపణికి వెళుతున్నాయి. వారంలోపే అక్కడ 4 వేరియంట్ల పాల ప్యాకెట్లను విడుదల చేయనున్నామని అమూల్ బ్రాండ్‌పై విక్రయాలు జరిపే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) వెల్లడించింది.భారత, ఆసియా కుటుంబాల అవసరాలను తీర్చేందుకు తాజా పాలు అందించబోతున్నట్లు జీసీఎంఎంఎఫ్ ఎండీ జయేన్ మెహతా తెలిపారు. 'కొన్ని దశాబ్దాలుగా పాల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం. తొలిసారిగా తాజా పాలను అమెరికాలో విడుదల చేస్తున్నాం. ఇందుకోసం 108 ఏళ్ల చరిత్ర ఉన్న సహకార సంఘం మిచిగాన్ మిల్క్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఎంఎంపీఏ)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాము'ని పేర్కొన్నారు.పాల సేకరణ, ప్రాసెసింగ్‌ను ఎంఎంపీఏ చేస్తుంది. అమూల్ తాజా పాల మార్కెటింగ్, బ్రాండింగ్‌ను జీసీఎంఎంఎఫ్ చూస్తుంది. అమూల్ తాజా, అమూల్ గోల్డ్, అమూల్ శక్తి, అమూల్ స్లిమ్ అండ్ ట్రిమ్ వేరియంట్లు అమెరికా విపణిలో




అందుబాటులో ఉంటాయని మెహతా వెల్లడించారు. న్యూయార్క్, న్యూజెర్సీ, షికాగో, వాషింగ్టన్, డాలస్, టెక్సాస్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఈ పాలు లభ్యమవుతాయని తెలిపారు. ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు), ఆసియా జనాభాను లక్ష్యంగా చేసుకుని అక్కడ ఈ పాలను విక్రయించనున్నారు. సమీప భవిష్యత్తులో పన్నీర్, పెరుగు, మజ్జిగ వంటి తాజా పాల ఉత్పత్తులను కూడా విడుదల చేస్తామని తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీసీఎంఎంఎఫ్ టర్నోవర్ అంత క్రితం ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 18.5 శాతం పెరిగి రూ.55,000 కోట్లుగా నమోదైంది. జీసీఎంఎంఎఫ్ ఇప్పటికే దాదాపు 50 దేశాలకు పాల ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.

## బ్యాంకు రుణాలకు అవకాశం కల్పించాలి........!




**ముంబయి :** బ్యాంకుల నుంచి కూడా నేరుగా రుణాన్ని పొందే సదుపాయాన్ని కల్పించడంతో పాటు రీట్స్‌ను ఈక్విటీలుగా వర్గీకరించాలని భారత స్థిరాస్తి పెట్టుబడుల ట్రస్టు (రీట్స్) పరిశ్రమ కోరుతోంది. 'ప్రస్తుతం బాండ్ల జారీ లేదా బ్యాంకింగేతర సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల ద్వారా మాత్రమే రుణాలు తీసుకునే అవకాశం రీట్స్‌కు ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలకు అనుమతి లేద'ని ఇండియన్ రీట్స్ అసోసియేషన్ (ఐఆర్‌ఏ) తెలిపింది. కొత్తగా ఏర్పాటైన ఐఆర్‌ఏలో 5 నమోదిత సంస్థలు ఉన్నాయి. ఐఆర్‌ఏకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎంబసీ రీట్స్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అరవింద్ మైయా మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా రుణాలకు అనుమతి పొందే విషయమై ఆర్‌బీఐతో చర్చిస్తున్నామని తెలిపారు. స్థిరాస్తి పరిశ్రమకు నిధులు భారీ స్థాయిలో కావాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ప్రస్తుతం రీట్స్‌ను 'హైబ్రిడ్' పెట్టుబడి మార్గంగా వర్గీకరించారని, ఇది మదుపర్లను అయోమయానికి గురి చేస్తోందని బ్రూక్‌ఫీల్డ్ ఇండియా రియల్ ఎస్టేట్ ట్రస్ట్ ఎండీ, ముఖ్య కార్యనిర్వహణ అధికారి అలోక్ అగర్వాల్ వెల్లడించారు.

## షావోమి కారు ధర ఎంత ఉండొచ్చంటే..!



బీజింగ్: వాహన తయారీలోకి ప్రవేశించిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల సంస్థ షావోమి గురువారం నుంచి తమ తొలి కారు మోడల్‌కు ఆర్డర్లు స్వీకరించనుంది. ఈ నేపథ్యంలో కంపెనీ సీఈఓ లీ జున్ సోమవారం కీలక విషయాలు వెల్లడించారు. ఆకర్షణీయ లుక్, డ్రైవ్ చేయడానికి సులభంగా ఉండే స్మార్ట్ కారును తీసుకురావడమే లక్ష్యంగా దీన్ని రూపొందించినట్లు వెల్లడించారు. ధర 5,00,000 యువాన్ల (దాదాపు రూ.58 లక్షలు) కంటే తక్కువే ఉంటుందని తెలిపారు.స్పీడ్ అల్ట్రా 7గా పేర్కొంటున్న షావోమి కొత్త కారుకు చైనాలో గురువారం నుంచి బుకింగ్‌లు ప్రారంభం కానున్నాయి. ఆరోజే అధికారిక ధరలను వెల్లడించనున్నారు. డిసెంబరులో ఆవిష్కరించినప్పటి నుంచి ఈ కారుపై ఆసక్తి నెలకొంది. ప్రపంచంలో తొలి ఐదు అతిపెద్ద కార్ల తయారీ కంపెనీల్లో ఒకటిగా నిలవడమే తమ లక్ష్యమని షావోమి అప్పట్లో ప్రకటించింది. టెస్లా, పోర్షే విద్యుత్తు కార్ల కంటే కూడా దీంట్లో మెరుగైన సాంకేతికతను వాడినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి.సోమవారం నుంచి చైనాలో షావోమి స్టోర్లు ఎస్‌యూ7 కార్లను ప్రదర్శనకు ఉంచడం ప్రారంభించాయి.

## టీఎంసీ మాజీ ఎంపీ మహువాకు ఈడీ సమన్లు..

# 28న విచారణకు రావాలని ఆదేశం



న్యూఢిల్లీ: ఫెమా కేసులో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, దర్శన్ హీరానందానీలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం సమన్లు జారీ చేసింది. ఇద్దరిని ఈ నెల 28న విచారణ కోసం ఢిల్లీకి రావాలని కోరింది. ఫిబ్రవరిలో హీరానందానీ గ్రూప్ ప్రమోటర్లు నిర్జన్ హీరానందనీ, ఆయన తనయుడు దర్శన్ హీరానందనీని ఈడీ విచారణకు పిలిచిన విషయం తెలిసిందే. 16 ఏళ్ల క్రితం తనపై ఫెమా ఉల్లంఘన ఆరోపణలు వచ్చాయని హీరానందనీ చెప్పారు. ఇప్పటి వరకు 42, 43 సార్లు విచారించారన్నారు. ఇదిలా ఉండగా.. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సైతం మహువా మొయిత్రాపై లోక్‌పాల్‌లో ఫిర్యాదు చేయడం గమనార్హం. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు బదులుగా టీఎంసీ ఎంపీ డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. ఆర్థిక ప్రయోజనాల కోసం ఆమె దేశ భద్రతతో ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. టీఎంసీ నేతపై లోక్‌పాల్ ఫిర్యాదు చేయడంతో సీబీఐ ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ సూచన మేరకే పార్లమెంట్‌లో ప్రశ్నలు సంధించారని ఆరోపించారు. ఆయనపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ఫిర్యాదు చేశారు. మహువా మొయిత్రా పార్లమెంట్‌లో అడిగిన మొత్తం 61 ప్రశ్నల్లో దాదాపు 50 ప్రశ్నలు దర్శన్ హీరానందనీ, అతని కంపెనీ వ్యాపార ప్రయోజనాలను కాపాడేవేనని తేల్చారు.

## రెండు స్థానాల్లో ఇద్దరు చొప్పున నామినేషన్..

# అసలు అభ్యర్థి ఎవరో తెలియక గందరగోళం



లక్నో: ఒక పార్టీకి చెందిన నేతలు రెండు స్థానాల్లో పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఆ పార్టీ అసలు అభ్యర్థి ఎవరో తెలియక గందరగోళం నెలకొన్నది. ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. 2022 లోక్‌సభ ఉపఎన్నికలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) టికెట్‌పై రాంపూర్‌లో పోటీ చేసిన అసిమ్ రాజా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అయితే ఢిల్లీ మసీదుకు చెందిన ఇమామ్ మొహిబుల్లా నద్వీ కూడా అదే స్థానం నుంచి పోటీ కోసం బుధవారం నామినేషన్ వేశారు. ఎస్పీ అధికార అభ్యర్థిని తానేనని, అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మద్దతు తనకు ఉందని నద్వీ తెలిపారు. కాగా, మొరాదాబాద్ స్థానంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొన్నది. ఎస్పీ నేత రుచి వీర బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎస్పీ అభ్యర్థి తానేనని మీడియాతో అన్నారు. అయితే సిట్టింగ్ ఎంపీ ఎస్టీ హసన్ మంగళవారమే నామినేషన్ వేశారు. దీంతో ఎస్పీ నేతలు ఇద్దరేసి చొప్పున రెండు స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేయడంతో గందరగోళం నెలకొన్నది. ఎవరు అసలైన పార్టీ అభ్యర్థో తెలియడం లేదు. మరోవైపు తమది ప్రజాస్వామ్య పార్టీ అని ఎస్పీ అధికార ప్రతినిధి ఫఖ్రుల్ హసన్ చంద్ తెలిపారు. నామినేషన్ల విషయంలో ఎలాంటి గందరగోళం లేదని చెప్పారు. పార్టీ అధిష్టానం ఎవరిని కోరితే వారు ఎన్నికల పోటీలో ఉంటారని, సాయంత్రానికి అభ్యర్థులపై స్పష్టత వస్తుందన్నారు. కాగా, ఏప్రిల్ 19న మొదటి దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా రాంపూర్, మొరాదాబాద్ స్థానాలకు పోలింగ్ జరుగనున్నది. ఈ రెండు స్థానాల్లో నామినేషన్ దాఖలకు బుధవారం చివరి రోజు.

## నేతన్నల భిక్షాటన.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిరసన



రాజన్న సిరిసిల్ల : కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై సిరిసిల్ల నేతన్నలు భగ్గుమంటున్నారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవడం లేదంటూ మండిపడుతున్నారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వాడవాడలా భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పవర్‌లూం వర్కర్స్ యూనియన్ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడారు. మూడు నెలల నుంచి మరమగ్గాలు బంద్ పెట్టడంతో కార్మికులంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన చెందారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై పలుసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఫలితం లేదని వాపోయారు. పరిశ్రమలో యజమానులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు రూ. 290 కోట్లు విడుదల చేయక కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. పనిలేక కార్మికులంతా ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన చెందారు. కార్మికుల దయనీయ పరిస్థితి చూసైనా వెంటనే చొరవ తీసుకోవాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు రూ. పదివేల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్పిన్ వర్కర్స్ యూనియన్ సిరిసిల్ల అధ్యక్షుడు సిరిమల్లె సత్యం, కుమ్మరి కుంట కిషన్, ఉడుత రవి, నక్క దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నీరు తెప్పిస్తున్న ఘటన.. బిడ్డ అంత్యక్రియల తర్వాత సమాధి వద్దే పడుకున్న తండ్రి



నారాయణపేట : చేతికొచ్చిన పిల్లలు తల్లిదండ్రుల కళ్ల ముందే చనిపోతే ఆ బాధ వర్ణణాతీతం. కని పెంచిన ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తారు. బిడ్డల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ కుమిలి పోతుంటారు. ఓ తండ్రి తన బిడ్డ మరణాన్ని తట్టుకోలేక.. ఆమె జ్ఞాపకాలను మరిచిపోలేక.. ఏకంగా ఆమె సమాధి వద్ద రోదిస్తూ పడుకున్నాడు. ఆ సమాధిని గట్టిగా కౌగిలించుకుని తన బిడ్డ జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఆ దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరూ చలించిపోయారు. ఈ హృదయ విదారక దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ బాధ మరెవరికి రావొద్దంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు.

**అసలేం జరిగిందంటే..?**

నారాయణపేట జిల్లా పరిధిలోని గోపాల్‌పేట వీధికి చెందిన లక్ష్మీ ప్రణీత(12) తన ఫ్రెండ్స్‌తో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నది. ఓ వాటర్ ట్యాంక్ వద్ద ఆడుకుంటుండగా అది ప్రమాదవశాత్తు కూలిపోయింది. దీంతో ఇటుకలు చిన్నారులపై పడ్డాయి. లక్ష్మీ ప్రణీతతో పాటు మరో అమ్మాయికి తీవ్ర గాయాలు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లక్ష్మీ ప్రణీత ప్రాణాలు కోల్పోయింది. అదే రోజు సాయంత్రం ప్రణీత అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె తండ్రి రమేశ్ స్నానం చేసి వెంటనే బయటకు వెళ్లాడు. రాత్రి 11:30 గంటల వరకు కూడా ఆయన ఇంటికి రాలేదు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఇంటి పరిసరాల్లో వెతికారు. ఆయన ఆచూకీ లభించలేదు. అనుమానం వచ్చి ప్రణీతను పూడ్చిపెట్టిన ప్రాంతానికి వెళ్లగా, అక్కడ ఆమె సమాధి వద్ద పడుకుని రోదిస్తూ ఉన్నాడు. రమేశ్‌ను కుటుంబ సభ్యులు సముదాయించి ఇంటికి తీసుకొచ్చారు.

## కేరళ సీఎం కూతురిపై మనీల్యాండరింగ్ కేసు నమోదు

తిరువనంతపురం: కేరళ సీఎం పినరయి విజయన్ కూతురు వీణపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీల్యాండరింగ్ కేసును నమోదు చేసింది. వీణాకు చెందిన ఐటీ కంపెనీ మనీల్యాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా చెల్లింపులు చేసినట్లు వీణాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. సీఎం విజయన్ కూతురు వీనకు ఎక్సాలాజిక్ అనే కంపెనీ ఉన్నది. దాంతో పాటు కొచ్చిలోని సీఎంఆర్ఎల్ మైనింగ్ కంపెనీ, కేఎస్ఐడీసీ కంపెనీలు కూడా ఉన్నాయి.

# ఇడుపులపాయ నుంచి జగన్ ఎన్నికల ప్రచారం మొదలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బుధవారం రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం మొదలెట్టారు. కడప జిల్లాలోని ఇడుపులపాయ నుంచి తన 21 రోజుల బస్సు టూర్‌ను ఆరంభించారు. 'మేమంతా సిద్ధం' పేరిట మొదలుపెట్టే ఈ ప్రచారానికి ముందు ఆయన తన తండ్రి, పూర్వ ముఖ్య మంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద ప్రార్థనలు చేశారు. ఆయన తండ్రి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

మొదటి రోజున ఆయన బస్సు వెంపల్లి, వివిఎన్ పల్లి, యెర్రగుంట్ల, పోట్లదుత్తి గ్రామాలు, ప్రొద్దుటూర్ పట్టణంలో ప్రయాణించనున్నది. కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూర్ నియోజకవర్గాలను కవర్ చేయనున్నది. మొదటి రోజున నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో ఆయన రాత్రి బస చేయనున్నారు. రెండవ రోజు, ఆళ్లగడ్డలోని యెర్రగుంట్లలో ఆయన ఉదయం 11 గంటలకు మాటామంతీ నెరుపనున్నారు. కాగా నంద్యాలలో సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. జగన్ మోహన్ రెడ్డి బస్సు యాత్ర ఇడుపులపాయ నుంచి మొదలయి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురంలో ముగియనున్నది. కాగా ఈ బస్సు యాత్ర 21 జిల్లాల్లో, 148 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేయనున్నది. ఈ బస్సు యాత్ర మొదట్లో రాయలసీమ ప్రాంతంలోనే జరుగనున్నది. రాయలసీమలోని కడప, కర్నూల్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలను కవర్ చేయనున్రారు. తాను ప్రయాణించే ప్రాంతాల్లో జగన్ ప్రజలతో మమైకం కానున్నారు. వారితో సమయాన్ని గడుపనున్నారు. ముఖ్యంగా రాత్రుళ్లలో ఆయన బస చేసే చోట ప్రజలతో మాటామంతీ నెరుపనున్నారు. ఆంధ్రప్రదేశ్ లో 175 అసెంబ్లీ స్థానలకు, 25 లోక్ సభ స్థానాలకు మే 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగనున్నది.

# అంతర్జాతీయ మార్కెట్లో నెల్లూరు ఆవు సత్తా



నెల్లూరు: ప్రపంచ పశువుల వేలం పాటలో ఆంధ్రా ఆవు రికార్డు సృష్టించింది. ఏకంగా రూ.40 కోట్లకు ఆవు ధర పలికింది. నెల్లూర్‌కు చెందిన వయాటినా-19 ఎఫ్ఐవి మారా ఇమోవీస్ బ్రీడ్ ఆవు అత్యధిక ధర పలికింది. ఇది ఇప్పటి వరకు అంతర్జాతీయ పశువులు మార్కెట్లో విక్రయించిన అత్యంత ఖరీదైన ఆవుగా చరిత్ర సృష్టించింది. బ్రెజిల్‌లో నిర్వహించిన పశువుల వేలంలో 4.8 మిలియన్ డాలర్ల (భారతీయ కరెన్సీలో రూ.40 కోట్లు)కు నెల్లూరు ఆవు అమ్ముడుపోయింది. ఈ జాతి ఆవులోని జన్యు లక్షణాల కారణంగా అది రికార్డు ధర పలికినట్లు తెలుస్తోంది. నెల్లూరు జాతి ఆవు శరీరమంతా తెల్లటి వెంట్రుకలు, భుజాలపై విలక్షణమైన మూపురం కలిగి ఉంటుంది. ఇది బ్రెజిల్‌లోని అత్యంత పేరుగాంచిన పశువుల జాతుల్లో ఒకటిగా పరిగణిస్తుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా పేరు కలిగిన ఈ జాతి పశువులను శాస్త్రీయంగా బోస్ ఇండికస్‌గా పిలుస్తారు. ఇవి ఒంగోలు జాతి పశువుల సంతతికి చెందినవి.

1868 లో బ్రెజిల్‌కు మొదటి సారిగా జంట ఒంగోలు పశువులను తీసుకెళ్లారు. దీంతో అక్కడ ఈ జాతి పశువుల విస్తరణ ప్రారంభమైంది. తదుపరి మరిన్ని ఆవులను దిగుమతి చేసుకోవడంతో బ్రెజిల్‌లో ఈ జాతి పశువుల సంఖ్య మరింతగా పెరిగింది. నెల్లూరు జాతి ఆవులు అత్యంత వేడి ఉష్ణోగ్రతలలో కూడా వృద్ధి చెందగల సామర్థ్యం, సమర్థవంతమైన జీవక్రియ, పరాన్నజీవి ఇన్‌ఫెక్షన్‌లను తట్టుకుని నిలబడతాయి. దీంతో బ్రెజల్ పశువుల పెంపకందారులు వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. వయాటినా-19 FIV మారా ఇమోవీస్ బ్రీడ్‌లో ఈ లక్షణాలన్నీ ఉన్నాయి. జన్యుపరమైన ప్రయోజనాలను పెంపొందించడానికి ఈ బ్రీడ్ ఆవులను ప్రత్యేకంగా ఎంపిక చేసి పెంచుతున్నారు. నెల్లూరు ఆవుల జన్యు పదార్థం, పిండాలు, వీర్యం వంటి వాటిని సేకరించి వాటి సంతానాన్ని మరింతగా ఉత్పత్తి చేసేందుకు వీలుంటుంది. అందుకే నెల్లూరు జాతి ఆవుకు వేలంలో రికార్డు స్థాయి ధర పలికింది.


బ్రెజిల్‌లోని సావో పాలోలోని అరండూలో జరిగిన వేలంలో నాలుగున్నర సంవత్సరాల వయస్సు గల ఆవు 6.99 మిలియన్ రియల్‌లకు విక్రయింయించారు. ఇది 1.44 మిలియన్ అమెరికా డాలర్లకు సమానం. నెల్లూరు జాతీ ఆవులకు అంతర్జాతీయ పశువుల మార్కెట్‌లో విశిష్ట ప్రాధాన్యత ఉంది. ఇది ఈ జాతి విలువను నొక్కి చెబుతుంది. నెల్లూరు ఆవులు ఇప్పటికే బ్రెజిల్ ఆవు జనాభాలో 80 శాతం ఉన్నాయి. తక్కువ మేతతో వృద్ధి చెందగల సామర్థ్యం, పెంపకం సౌలభ్యంతోపాటు బ్రెజిల్‌లోని వైవిధ్యంగా ఉండే ఎలాంటి వాతావరణంలోనైనా నిలదొక్కుకోగల సామర్థం వీటికి ఉండటంతో పశువుల పెంపకందారులు వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

# బీజేపీలో చేరిన ఆప్ ఎంపీ సుశీల్ రింకూ



న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆప్ ఎంపీ సుశీల్ కుమార్ రింకు బుధవారం బీజేపీలో చేరారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రింకుతో పాటు జలంధర్ వెస్ట్ ఎమ్మెల్యే శీతల్ అంగురల్ కూడా కాషాయ పార్టీలో చేరారు. 2023లో జరిగిన జలంధర్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో రింకు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రింకు బీజేపీ తరపున ఎన్నికల బరిలో దిగనున్నారు. 543 మంది సభ్యులు కలిగిన లోక్‌సభలో రింకు ఒక్కరే ఆప్ ఎంపీ కావడం గమనార్హం. పంజాబ్ అభివృద్ధితో పాటు ముఖ్యంగా జలంధర్ సర్వతోముఖాభివృద్ధి కోసమే తాను బీజేపీలో చేరానని రింకు చెప్పారు. ఆప్ ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టడంలో నిర్లక్ష్య వహిస్తోందని ఆరోపించారు. తనకు అధికార దాహం లేదని, జలంధర్ బాగు కోసం తాను కొత్త ప్రయోగం చేస్తున్నానని చెప్పారు. ఇక లుథియానా ఎంపీ, కాంగ్రెస్ నేత రవనీత్ సింగ్ బిట్టు కూడా ఇటీవల బీజేపీలో చేరారు. బిట్టు పంజాబ్ మాజీ సీఎం బియాంత్ సింగ్ మనవడు కావడం గమనార్హం. ఇక 13 లోక్‌సభ స్థానాలు కలిగిన పంజాబ్‌లో జూన్ 1న తుది దశలో అన్ని స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఏడు దశల పోలింగ్ అనంతరం జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## యువత భవిష్యత్తును మోదీ ప్రభుత్వం నాశనం చేసింది: ఖర్గే



న్యూఢిల్లీ: దేశంలో నిరుద్యోగ సమస్య రానురాను పెరుగడంతో కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. యువత భవిష్యత్తును మోదీ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పలువురు విపక్ష నేతలు మండిపడ్డారు. భారత్‌లోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) రూపొందించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' పై స్పందించారు. కాగా, నిరుద్యోగ టైం బాంబ్‌పై యువత కూర్చొన్నారని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం వంటి అన్ని సామాజిక, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదని మోడీ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుడు చెబుతూ తమ ప్రియమైన నాయకుడ్ని రక్షిస్తున్నారని విమర్శించారు. 2012తో పోల్చితే మోదీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగిందన్నారు.

## అయోధ్య రామ మందిర్‌లో పొరపాటున పేలిన తుపాకీ

ఉత్తర్ ప్రదేశ్ అయోధ్యలోని రామ జన్మభూమి కాంప్లెక్స్‌లో విధి నిర్వహణలో ఉన్న ఒక ప్రొవిన్షియల్ ఆర్డ్ కానిస్టేబులరీ(పిఎసి) కమాండో తన గన్‌ను శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు అది పేలవిపోవడంతో గాయపడ్డాడు. మంగళవారం సాయంత్రం ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన ప్లాటూన్ కమాండర్ రాం ప్రసాద్(50)ను అయోధ్య వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించినట్లు వారు చెప్పారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ నుంచి లక్నోలోని కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. భద్రతా అవసరాల నిమిత్తం రాం ప్రసాద్ రామ జన్మభూమి కాంప్లెక్స్‌లో గత ఆరు నెలలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. తన భద్రతా పోస్టులో ఆయుధాన్ని శుభ్రం చేస్తున్న సమయంలో అది పేలి రాం ప్రసాద్ గాయపడ్డారని సీనియర్ పోలీసు అధికారి ప్రవీణ్ కుమార్ చెప్పారు. రాం ప్రసాద్ ఛాతీకి ఎడమమ వైపున బుల్లెట్ తగిలిందని అయోధ్యలోని మెడికల్ కాలేజ్ ఎమర్జెన్సీ విభాగం ఇన్‌చార్జ్ డాక్టర్ వినోద్ కుమార్ ఆర్య బుధవారం తెలిపారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com